# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ| శుక్రవారం, 15 - డిసెంబర్- 2023 |సంపుటి : 16 |సంచిక : 162|పేజీలు 08 |వెల : 6/-




## 100 ఎకరాల్లో

# కొత్త హైకోర్టు

### సిఎం రేవంత్ కీలక ఆదేశాలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

న్యూఇయర్ ప్రారంభ నెల జనవరిలో తెలంగాణ హైకోర్టు నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సిఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. గురువారం హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాధే, ప్రభుత్వ ముఖ్య అధికారులతో హైదరాబాద్‌లోని మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం (ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డి)లో సంబంధిత అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుత హైకోర్టు భవనం శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో నూతన భవనాన్ని నిర్మించాల్సిన అవశ్యకతను చీఫ్ జస్టిస్, న్యాయ వాదులు ఈ సందర్భంగా సిఎం రేవంత్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో రాజేంద్రనగర్ పరిధిలో 100 ఎకరాల్లో హైకోర్టు నూతన భవన నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని సిఎం రేవంత్‌ను కోరారు. ఈ విషయమై సిఎం సానుకూలంగా స్పందించారు. సంబంధిత ఏర్పా ట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధం గా కొత్త జిల్లాల్లో కోర్టు కాంప్లెక్స్ ల నిర్మాణానికి కూడా చొరవ వహించాలని చీఫ్ జస్టిస్, న్యాయవాదులు సిఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. ఇప్పుడున్న హైకోర్టు భవనం హెరిటెజ్ బిల్డింగ్ కాబట్టి దాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ఉందని కూడా గుర్తు చేశారు. ఆ భవనాన్ని రినోవేషన్ చేసి సిటి కోర్టుకు లేదా ఇతర కోర్టు భవనాలకు వినియోగించుకునేలా చూస్తామని రేవంత్ హామీ ఇచ్చా రు. ఈ సమీక్ష సమావేశంలో సిఎస్ శాంతి కుమారి, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, ఐఎఎస్ అధికారి నవీన్ మిట్టల్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఈశా ..మహేశా.. అక్రమ నిర్మాణాలను

# అడ్డుకునేదేవరు..?

కెపిహెచ్‌బిలో అక్రమ సెల్లార్‌లు,అదనపు అంతస్తులు

పట్టించుకోని అధికార యంత్రాంగం..

బల్దియా ఆదాయానికి భారీ మొత్తంలో గండి..

చోద్యం చూస్తున్న అధికారులు..

5లో..

# ఆడంబరాలకు పోను

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

భవనాలు అవే.. వాహనాలు అవే

దుబారా ఖర్చులు తగ్గించుకుంటాం

మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలోనే

సిఎం క్యాంపు కార్యాలయం

అక్కడి ఖాళీ స్థలంలో షెడ్డు వేసి క్యాంపు ఆఫీసు ఏర్పాటు

ప్రజాభవన్‌లోని మరో బిల్డింగ్‌ను ఇంకో మంత్రికి

కేటాయింపు కొత్తగా ఎలాంటి భవనాలు నిర్మించబోం

శాసనసభ భవనాలను సమర్థంగా ఉ

పయోగించుకుంటాం

శ్వేతపత్రంతో సహా అన్ని అంశాలపై చర్చించి సమయం

వచ్చినపుడు విడుదల చేస్తాం

రాయదుర్గం-ఎయిర్‌పోర్టు మెట్రో ఉపయోగకరం కాదు

మరో రూట్‌లో మెట్రో ప్లాన్ చేస్తాం

గవర్నర్ ప్రసంగానికి కేబినెట్ ఆమోదం

అధికారుల నియామకాల్లో పైరవీలు లేవు..

హంటింగ్ ఉండదు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ముఖ్యమంత్రి గా తాను ఆడంబరాలకు పోదల్చుకోలేదని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని దుబారాను తగ్గించాలనుకుంటున్నానని సిఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తనకు ప్రస్తుతం క్యాంపు ఆఫీస్ లేనందున మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం ప్రాంగణంలో ఖాళీగా ఉన్న ఒక ఎకర స్థలంలో షెడ్డులో ఉండాలను కుంటు న్నట్లు ఆయన తెలిపారు. అక్కడ భవనాన్ని నిర్మించాలంటే కోట్లాది రూపాయల ఖర్చవుతుందని, అందువల్లే ఒక షెడ్డును కట్టించుకొని దానినే క్యాంప్ ఆఫీస్‌గా వాడుకుంటానని ఆయన అన్నా రు. అసెంబ్లీలో స్పీకర్ ఎన్నిక, కేబినెట్ సమావేశం అనంతరం మీడియాతో రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ అనవసరపు ఖ ర్చులను ప్రభుత్వం బాగా తగ్గిస్తుందన్నారు. పాత అసెంబ్లీ బిల్డింగ్‌లో కౌన్సి ల్ సమావేశాలు, ఇప్పుడు ఉన్న అసెంబ్లీలో శాసనసభ జరుగుతుందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. శాసనసభ భవనాలను సమర్థంగా వాడుకుంటామన్నారు. పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ ఉండబోతోందన్నారు. ప్రజాభవన్‌లో ఇంకో బిల్డిం గ్‌ఉందని, అది ఇంకో మంత్రికి ఇస్తామన్నారు. రాయదుర్గం నుంచి ఎయిర్‌పోర్టు మెట్రో ఉ పయోగకరంగా ఉండదని, మరోరూ ట్లో మెట్రో ప్లాన్ చేస్తామని సిఎం తెలిపారు. శ్వేతపత్రాలు సహా అన్ని అంశాలపై అందరితో చర్చించి సమయం వచ్చినప్పుడు విడుదల చేస్తామని రేవంత్ తెలిపారు. నేడు (శుక్రవారం) బిఏసి సమావేశం ఉంటుందన్నారు. అందులో శాసనసభ సమావేశాల ఎజెండాపై నిర్ణయం తీసుకుంటామన్నారు. గవర్నర్ ప్రసంగానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని సిఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. కొత్త వాహనాలు కొనుగోలు చేసే ప్రసక్తే లేదని సిఎం రేవంత్ పేర్కొన్నారు. అధికారుల నియామకంలో పైరవీలు లేవని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారు. సిపిలు ఎవరు కూడా పోస్టింగ్‌ల కోసం తనను అడగలేదు అని ఆయన తెలిపారు.



# అంగన్‌వాడీలకు సీతక్క తీపి కబురు

జీతాలను రూ. 13500 కు పెంచుతూ

రూపొందించిన ఫైలపై తొలి సంతకం

పదవీ బాధ్యతల స్వీకరణ అనంతరం

మంత్రి సీతక్క తొలి సంతకం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి మహిళా సంక్షేమ శాఖ మంత్రిగా దనసరి అనసూయ సీతక్క డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ పదవీ స్వీకార కార్యక్రమానికి మంత్రి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డిలతోపాటు పలువురు ఎమ్మెల్యేలు పంచాయితీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కమీషనర్ హనుమంత రావు, కార్యదర్శి స్మితా సబర్వాల్ వివిధ శాఖల ఉన్నతాధికారులు మంత్రిని కలసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె అంగన్‌వాడీలకు గుడ్‌న్యూస్ చెప్పారు.

మిగతా 6లో..

## హైకమాండ్ ఆదేశిస్తే

# ఎంపిగా పోటీ చేస్తా

### ఎమ్మెల్యే రాజాసింగ్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో హైకమాండ్ ఆదేశిస్తే ఎంపీగా పోటీ చేస్తానని బిజెపి ఎమ్మెల్యే రాజా సింగ్ పేర్కొన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రకటించిన హామీలు ఎలా అమలు చేస్తారో సిఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి నిధులు ఇటలీ నుండి తెస్తారా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నుండి తెస్తారో సమాధానం చెప్పాలన్నారు. తమ పార్టీ శాసనసభ పక్షనేత ఎంపిక పార్టీ నిర్ణయిస్తుందని, సమర్ధవంతమైన వారికే బాధ్యతలు అప్పగిస్తుందన్నారు. ఎవరిని ఎంపిక చేసినా 8 మంది

మిగతా 6లో..

# దద్దరిల్లిన పార్లమెంట్

పొగబెట్టిన ఘటనపై కేంద్ర హెూంమంత్రి ప్రకటన కోసం విపక్షాల పట్టు


వెల్‌లోకి దూసుకెళ్లిన ప్రతిపక్షాలు

14మంది విపక్ష సభ్యులను సమావేశాలు ముగిసే వరకు

సస్పెండ్ చేసిన లోక్‌సభ స్పీకర్

రాజ్యసభలో టిఎంసి సభ్యుడిపై సస్పెన్షన్‌వేటు

ఆ తరువాత డిఎంకె లోక్‌సభ సభ్యుడి సస్పెన్షన్ ఉపసంహరణ



న్యూఢిల్లీ : పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో గురువారం సస్పెన్షన్ల వేడి రగులుకుంది. ఒకేరోజు మొత్తం 15 మంది ఎంపిలను సస్పెండ్ చేశారు. లోక్‌సభ నుంచి 14 మందిని , ఎగువసభ రాజ్యసభ నుంచి ఒక్కరిని ఈ శీతాకాల సమావేశాలు ముగిసే వరకూ సస్పెండ్ చేశారు. సభా కార్యకలాపాలను విచ్ఛిన్నపరుస్తున్నారని పేర్కొంటూ వీరిపై ఈ చర్యకు దిగారు. సస్పెండైన వారిలో తొమ్మండుగురు

మిగతా 6లో..

# శాసనసభ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్

రాష్ట్ర మంత్రివర్గ భేటి.. నేటి గవర్నర్ ప్రసంగానికి

ఆమోదముద్ర

సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, కేటీఆర్,

కూనంనేని సహా పలువురి శుభాకాంక్షలు

స్పీకర్ స్థానం వరకూ తోడ్కొని వెళ్లి

కూర్చోబెట్టిన సభ్యులు

అసెంబ్లీ శుక్రవారానికి వాయిదా



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సభాపతి పదవికి ఆయన ఒక్కరే నామినేషన్ దాఖలు చేయటం, ప్రతిపక్ష బీఆర్ఎస్‌తోపాటు మిగతా పక్షాలన్నీ మద్దతు తెలపటంతో ప్రసాద్‌కుమార్ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఆయనకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, బీఆర్ఎస్ సభ్యుడు కేటీఆర్, సీపీఐ సభ్యుడు కూనంనేని సాంబశివరావు సహా మిగతా సభ్యులందరూ అభినందనలు తెలిపారు. నాలుగు రోజుల విరామం అనంతరం గురువారం ఉదయం 10.30 గంటలకు శాసనసభ ఆరంభం కాగానే ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ సభాపతిగా గడ్డం ప్రసాద్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌తోపాటు మిగతా పక్షాలకు చెందిన సభ్యులందరూ ప్రసాద్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. సభ్యుల ఆత్మీయ ఆలింగనాలు, అభినందనల వెల్లువ నడుమ సీఎం, డిప్యూటీ సీఎం, ఇతర మంత్రులు, కేటీఆర్, కూనంనేని తదితరులు ఆయన్ను స్పీకర్ స్థానం వరకూ తోడ్కొని వెళ్లి కూర్చోబెట్టారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ స్పీకర్‌గా ప్రసాద్‌కుమార్ సభ హుందాతనాన్ని, గౌరవాన్ని కాపాడాలనీ, సత్సాంప్రదాయాలను నెలకొల్పాలని ఆకాంక్షించారు. సభ్యుల ప్రసంగాల అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు సభను శుక్రవారానికి వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు. అనంతరం అసెంబ్లీ కమిటీహాల్‌లో సీఎం రేవంత్ అధ్యక్షతన భేటీ అయిన రాష్ట్ర మంత్రివర్గం శుక్రవారం సభలో గవర్నర్ చేయబోయే ప్రసంగానికి ఆమోదం తెలిపింది. సభా వ్యవహారాల సంఘం (బీఏసీ) శుక్రవారమే సమావేశమై అసెంబ్లీని ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై నిర్ణయిస్తుందనే వార్తలొచ్చాయి. అయితే బీఏసీ రూపుదాల్చాలంటే వివిధ పార్టీల నుంచి ఎవరెవరు ఆ సంఘంలో సభ్యులుగా ఉంటారనే దానిపై స్పష్టత రావాలి. దానికి అనుగుణంగా ఆయా పార్టీలు అసెంబ్లీ కార్యదర్శికి లేఖలు సమర్పించాల్సి ఉంటుంది. ఆ ప్రక్రియ పూర్తికానుందున బీఏసీ సమావేశం శుక్రవారం ఉండే అవకాశం లేదని అసెంబ్లీ వర్గాలు తెలిపాయి. అందువల్ల శనివారం వరకే సమావేశాలు కొనసాగుతాయనీ, ఆ తర్వాత సభను నిర్వహించాలా? వద్దా? అనే అంశంపై స్పీకర్ తుది నిర్ణయం తీసుకోనున్నారని సమాచారం.

### స్పీకర్ ఎన్నిక ఏకగ్రీవం సంతోషకరం : భట్టి విక్రమార్క

ప్రజాస్వామ్య అత్యున్నత దేవాలయంగా భావించే అసెంబ్లీలో స్పీకర్ ఎన్నిక ఏకగ్రీవం కావడం సంతోషకరమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

మిగతా 6లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
15-12-2023
2

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

వైద్యాధికారి



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, మండల వైద్యులు ఆదర్శ్ సూచించారు. గురువారం మండలంలోని సిద్ధరామేశ్వర్ నగర్ శివారులో ఉన్న ప్రభుత్వ గురుకుల కళాశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ, ఆశ వర్కర్లు కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి ఉన్నారు.


## ఆత్మీయసమ్మేళనంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూరు చెందిన కాంగ్రెస్ నాయకులు ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని క్లాసిక్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అక్కడికి వెళ్లి సమావేశంలో పాల్గొన్నారు. అంతకుముందు మాజీ మంత్రి షబ్బీర్ అలీ కాంగ్రెస్ నాయకులు కలిశారు. కార్యక్రమంలో నాయకులు దయాకర్ రెడ్డి. మోహన్ రెడ్డి. లింబాద్రి. మైపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## సిద్ధ రామేశ్వరాలయంలో ఆడిటింగ్



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

మండలంలోని సిద్ధ రామేశ్వర ఆలయంలో ఆడిటింగ్ నిర్వహించారు. జిల్లా ఆడిటర్ విజయభాస్కర్ ఆధ్వర్యంలో 2022-2023 వ సంవత్సరానికి సంబంధించిన పలు రికార్డులను ఆయన పరిశీలించారు. ఆదాయానికి వచ్చిన పూర్తి వివరాలను ఆయన సేకరించారు. ఆదాయ వ్యయాలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీధర్ జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## గ్రామ సభలో పలు తీర్మానాలు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

మండలంలోని సిద్ధ రామేశ్వర నగర్ గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమా వేశంలో పలు తీర్మానాలు చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లా డుతూ.గ్రామంలో ఉన్న సమ స్యలను తక్షణమే పరిష్కరించడం జరుగు తుందని తెలిపారు. ఎలాంటి సమ స్యలు ఉన్న తమ దృష్టికి తీసుకు రావాలని ఆయన చెప్పారు.ఈ సందర్భంగా పలు సమ స్యలను సభా దృష్టికి తీసుకు వచ్చారు కార్య క్రమంలో పాలక వర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జుక్కల్ ఎమ్మెల్యేని కలిసిన తపస్ బృందం



టైమ్స్ ఆఫ్ వార్త -బిచ్కుంద.

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో జుక్కల్ నియోజకవర్గ నూతన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు ని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) బిచ్కుంద శాఖ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ని శాలువాతో సన్మానించి వారికి భరతమాత చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు రచ్చ శివకాంత్, తపస్ బాన్సువాడ డివిజన్ కార్యదర్శి ఎన్నావార్ రాజకుమార్, తపస్ మండల అధ్యక్షులు ఎం సంజయ్, మండల ప్రధాన కార్యదర్శి ముత్యాల సందీప్, మండల సభ్యులు భీం రావు, ఆర్టిస్ట్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేసి

# జీజీ కాలేజీలో పీజీ ఫ్యాకల్టీని వెంటనే నియమించాలి

### కలెక్టర్ కార్యాలయం ముందు పి డి ఎస్ యు ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని, పీజీ గిరి రాజ్ ప్రభుత్వ కళాశాలలో లెక్చరర్స్ నియమించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముందు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అదేవిధంగా ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ ఏవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్, నగర అధ్యక్షుడు ఎస్కే అషుర్ మాట్లాడుతూ.. గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా విస్మరించిందన్నారు. పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ రాక ఉద్యోగాలను కోల్పోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇకనైన, కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కళాశాలలో సిలబస్ పేపర్స్ తగ్గట్టు ఫ్యాకల్టీలను నియమించాల్సిందిగా డిమాండ్ చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో చివరి, మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఆయా కళాశాలలు తక్షణమే ఫీజులు చెల్లించాలని విద్యార్థులను భయబ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ఒకవేళ ఫీజు రియంబర్స్మెంట్ బకాయి చెల్లించకుంటే విద్యార్థులను పరీక్ష హాల్ టికెట్లు ఇవ్వమని విద్యార్థులను భయబ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. గిరిరాజ ప్రభుత్వ కళాశాలలో పీజీ విద్యార్థులకు 8 పేపర్లు సిలబస్ కి 8 గురు ఫ్యాకల్టీ బోధించాల్సిన అవసరం ఉన్నదని, కానీ ఇద్దరు మాత్రమే బోధించడం బాధాకరమన్నారు. 8 గురు ఫ్యాకల్టీ చేయాల్సిన పనిని ఇద్దరు ఫ్యాకల్టీతోనే విద్యార్థులకు బోధించడం ద్వారా పూర్తి నైపుణ్యాలను విద్యార్థులకు అందడం లేదన్నారు. ప్రతి విద్యార్థి ఆయా సబ్జెక్టులలో నిష్ణాతులను చేయాలంటే సిలబస్ కు తగ్గట్టు, పేపర్లకు తగ్గట్టు లెక్చరర్ లను వెంటనే నియమించాల్సిందిగా అధికారులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేసి విద్యార్థుల సిలబస్ తగ్గట్టు లెక్చరర్స్ నియమించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో విద్యార్థి ఉద్యమాలు ఉధృతం చేస్తామని అధికారులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. నగర నాయకులు ఆముక్త, యశ్వంత్, అమర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను తాగుబోతులుగా మార్చేసింది

### బెల్ట్ షాపుల మూసివేత తోపాటు

### విచ్చలవిడి పర్మిట్ రూంలను తొలగించాలి

### బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత డిమాండ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్రాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం తాగుబోతుల తెలంగాణగా మార్చి వేసిందని బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత విమర్శించారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వానికి బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కమిటి శుభాకాంక్షలు తెలియజేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బహుజన లెఫ్ట్ మహిళా సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు బెల్ట్ షాపుల రద్దు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వైన్స్ షాప్ ల పక్కనే వందలాది మంది మద్యం సేవించే విధంగా పర్మిట్ రూంలను ఏర్పాటు చేసి, పేదలను తాగుడుకు బానిసలుగా మార్చారని ఆమె గత ప్రభుత్వ మద్యం పాలసీపై ధ్వజమెత్తారు.నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలని కోరారు. ముఖ్యంగా ఉచిత బస్ ప్రయాణం, 500 వందలకే సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గీతాంజలి, ప్రధాన కార్యదర్శి దండు జ్యోతి, నగర నాయకులు అశ్విని, చిన్నబాబు పాల్గొన్నారు.

## ఆర్.కె కళాశాలను సందర్శించిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం బోధన్ పట్టణంలోని ఆర్.కె ఇంజినీరింగ్ కళాశాలను పరిశీలించారు. సమీప భవిష్యత్తులో జరగనున్న లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకుని ఎన్నికల సంఘం మార్గనిర్దేశం మేరకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఓట్ల లెక్కింపు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, ఈవీఎం లను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ వంటి వాటికి అనువుగా ఉన్న కేంద్రాలను పరిశీలించేందుకు వీలుగా అదనపు కలెక్టర్ పి. యాదిరెడ్డితో కలిసి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆర్.కె కళాశాలను సందర్శించారు. రవాణా, పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను పరిశీలన జరిపారు. నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్, స్ట్రాంగ్ రూమ్ ల కోసం అనువైన గదులను ప్రాథమికంగా పరిశీలించారు. తన వెంట ఉన్న అధికారులను, కళాశాల యాజమాన్యం ప్రతినిధులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో మరింత క్షుణ్ణంగా కళాశాల భవనాలను పరిశీలించి, సమగ్ర వివరాలతో నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట బోధన్ తహసీల్దార్ గంగాధర్ తదితరులు ఉన్నారు.

# నరేంద్ర మోడీ పథకాలు గ్రామాలలో ప్రచారం



జహీరాబాద్ పార్లమెంట్ లో టైగర్ నరేంద్ర కొడుకు అలెభాస్కర్ రాజ్ విస్తృతంగా పర్యటన....

టైమ్స్ ఆఫ్ వార్త -బిచ్కుంద.

రాబోయే 2024 పార్లమెంట్ ఎన్నికలలో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి స్వర్గీయ టైగర్ ఆలే నరేంద్రహోకేంద్ర మాజీ మంత్రి తనయుడైన, ఆలే భాస్కర్ రాజు ప్రస్తుత ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గా పనిచేస్తున్నారు.షౌరు భారతీయ జనతా పార్టీ తరఫున పోటీ చేయడానికి తనవంతు ప్రయత్నాన్ని ముమ్మరం చేశారు. గతంలో 1999 నుండి 2009 వరకు రెండు పర్యాయాలు టైగర్ నరేంద్ర పూర్వపు మెదక్ ప్రస్తుత జహిరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రాతినిధ్యం వహించారు. కేంద్ర మంత్రిగా కూడా తన బాధ్యత నిర్వహించారు. జాహిరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు రోడ్లు మౌలిక వసతులతో పాటు శిశు మందిరాలకు భవనాలు, కేంద్ర ప్రభుత్వ పథకాలను పార్లమెంట్ ప్రజలకు అందేలా నిరంతరం కృషి చేశారు. నరేంద్ర గారు చేస్తున్న పనులను పరిరక్షిస్తూ, కార్యకర్తలకు మనోధైర్యాన్నిస్తూ, వారి అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. వారి స్ఫూర్తితోనే ఆలే భాస్కర్ రాజు 2012 నుండి జహీరాబాద్ పార్లమెంటు పరిధిలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ,జూకల్, ఆందోల్,జహిరాబాద్, నారాయణఖేడ్ గ్రామాలలో విస్తృతంగా పర్యటన చేశారు. 2014 పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి నుండి టికెట్ ఆశించారు. కానీ టిడిపి అలయన్స్ లో జహీరాబాద్ పార్లమెంట్హటికెట్ ఆలే భాస్కర్ రాజు కిహప్రకటించినట్లే ప్రకటించి , చివరి నిమిషంలోహటిడిపికి ఇచ్చారు. పార్టీ నమ్మిన సిద్ధాంతాల కోసం పార్లమెంట్ సీటును త్యాగం చేశారు .హతర్వాత పార్టీ ఆదేశాల మేరకు ఓబిసి మొర్చ రాష్ట్ర అధ్యక్షులుగా రాష్ట్రంలోని పలు బీసీ సంఘాల సమస్యలపై పోరాటం చేశారు. అదేవిధంగా మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రి నినాదాని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయంతో, బీసీ గర్జన పేరిట ముమ్మర ప్రయత్నం చేశారు. అదేవిధంగా మన ప్రధానమంత్రి మోడీతో బీసీ గర్జన సభను పెరేడ్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించారు. భాజపా అభివృద్ధి కోసం, ఓబీసీల అభివృద్ధి ధ్యేయంగా, ఆలే భాస్కర్ రాజ్ చేస్తున్న కృషిని గుర్తించిన అధిష్టానం హైదరాబాద్ పరిధిలో శాసన సభ్యునిగా పోటీ చేయాలని సూచించారు. కానీ గతంలో తాను విస్తృతంగా పర్యటించిన జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయాలనే సంకల్పంతో ప్రస్తుతం పార్లమెంట్ పరిధిలోని గ్రామాల్లో విస్తృతంగా పర్యటన చేస్తూ భారతీయ జనతా పార్టీ పటిష్టత కోసం ప్రయత్నం చేస్తున్నారు. గతంలో ఆలే నరేంద్ర అనుచరులు మరియు భాజపా కార్యకర్తలు, నూతన యువతను, సంఘ పరివార్ సభ్యులను కలుస్తూ వారి సలహాలను, సూచనలను తీసుకుంటూ ముందుకెళ్తున్నారు. విశ్వకర్మ యోజనను కార్యకర్తల వివరిస్తూ అందర్నీ దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహిస్తున్నారు. దీంతో ఉత్సాహంగా ఉన్న భాజపా కార్యకర్తలు అందరూ ఆలే భాస్కర్ రాజుకు మద్దతుగా జాహిరాబాద్ పార్లమెంటులో పార్టీ నిర్మాణానికి తోడ్పడుతున్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన ఆలే భాస్కర్ రాజ్ జహీరాబాద్ పార్లమెంట్లో పోటి చేయడానికి ఆసక్తి చూపడం పట్ల ,పార్లమెంట్ పరిధిలోని యువత వారిని కలిసి తమ మద్దతు తెలుపుతున్నారు. ప్రస్తుతం మోడీ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు, ఉపాధిహామీ, అన్నపూర్ణ, దేశ రక్షణ,దేశభద్రత, స్వచ్ఛభారత్, పార్లమెంట్ పరిధిలో నిర్మించిన జాతీయ రహదారులు, గ్రామ పంచాయతీలకు నిధులకు కేటాయింపు, ఇలాంటి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ వారిని భాజపాను గెలిపించాల్సిన ఆవశ్యకతను ప్రజలకు ఆలే భాస్క రాజ్ సూచిస్తున్నారు. ఇటు పార్లమెంట్ పరిధిలోని ప్రజల మద్దతు అటు భారతీయ జనతా పార్టీ అధిష్టానం ఆశీస్సులతో ఆలే భాస్కర్ రాజ్ జహీరాబాద్ పార్లమెంటుపై తన గురి పెట్టడాన్ని ప్రజలలో విస్తృతంగా చర్చ మొదలైంది. అందరికంటే ముందుగానే ప్రజల వద్దకు వెళుతున్న ఆలే భాస్కర్ రాజ్ కృషిని పార్టీ గుర్తించాలని కార్యకర్తలు కోరుతున్నారు.


జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
15-12-2023



# ఎంసిహెచ్ ఆస్పత్రిలో మంచినీటి శుద్ధి ప్లాంట్



ఈ.సీ.జీ. యంత్రాన్ని ప్రారంభించిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి....



**టైమ్స్ ఆఫ్ వార్త ౹- బాన్సువాడ:**

అమెరికా తెలుగు సంఘం (ఆటా) సహకారంతో, జనహిత సంస్థ ఆద్వర్యంలో బాన్సువాడ మాతా-శిశు ఆసుపత్రిలో ( ఎం సి హెచ్ ) నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి శుద్ధి ప్లాంట్ ను, ఈ.సి.జి యంత్రాన్నిగురువారం ప్రారంభించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, మాజీ మంత్రి, మాజీ శాసన సభాపతి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. ఈసందర్భంగా పోచారం మాట్లాడుతూ..పుట్టిన గడ్డపై మమకారంతో, జన్మభూమి రుణం తీర్చుకోవాలనే ఆశయంతో తమ సంపాధనలో కొంత మొత్తాన్ని ఖర్చు చేసి బాన్సువాడ మాతా-శిశు ఆసుపత్రిలో మంచినీటి శుద్ధి యంత్రాన్ని, ఈ సి జి యంత్రాన్ని ఏర్పాటు చేసిన ఆటా సభ్యులకు, జనహిత సంస్థ నిర్వాహకులకు హృదయపూర్వక ధన్యవాదాలు. గంటకు 1000 లీటర్ల మంచినీటి శుద్ధి యంత్రం ఏర్పాటుతో రోగులకు, వారి సహాయకులకు స్వచ్ఛమైన మంచినీరు అందుతుంది. నేను మొదటిసారి శాసనసభ్యుడు అయిన తరువాత బాన్సువాడ లో 1999 లో 100 పడకల ఏరియా ఆసుపత్రి నిర్మించాం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక డయాలసిస్ సెంటర్, బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయించాను. గర్భిణీ మహిళలకు అందుబాటులో ఉండడానికి బాన్సువాడ లో 2021 లో రూ. 20 కోట్లతో 100 పడకల మాతా-శిశు ఆసుపత్రిని నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చాం. హైదరాబాద్ లోని కార్పొరేట్ ఆసుపత్రులలో ఉండే వైద్య సౌకర్యాలు ఈ మాతా-శిశు ఆసుపత్రిలో ఏర్పాటు చేయించాను. ఎస్ ఎన్ సి యు సెంటర్ ఏర్పాటు చేసాం. తల్లి పాల ప్రోత్సాహంలో బాన్సువాడ మాతా-శిశు ఆసుపత్రికి జాతీయ అవార్డు వచ్చింది. దేశంలో ఈ అవార్డు పొందిన ఏకైక ప్రభుత్వ ఆసుపత్రి బాన్సువాడ మాతా-శిశు ఆసుపత్రి. కాయకల్ప అవార్డు అయిదు సార్లు, లక్ష్య అవార్డు రెండు సార్లు వచ్చింది. ప్రవేటు కార్పొరేట్ ఆసుపత్రి స్థాయిలో వాతావరణం, సేవలు బాన్సువాడ మాతా-శిశు ఆసుపత్రిలో ఉంటాయి. దీనికి డాక్టర్లు, సిబ్బంది కృషే కారణం. మాతా-శిశు ఆసుపత్రి, ఏరియా ఆస్పత్రిని అనుసందానం చేస్తూ పేషెంట్లు, సహాయకుల సౌకర్యం కోసం ప్రధాన రహదారిపై ప్రత్యేకంగా స్టీల్ బ్రిడ్జి నిర్మించాం. అంతకుముందు పోచారం తో కలిసి బీర్కూరు మండలం తిమ్మాపూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని పూజలు చేసిన ఆటా సభ్యులు, జనహిత నిర్వాహకులు. ఈ కార్యక్రమంలో ఆట చైర్, ఎలక్ట్ ప్రెసిడెంట్ జయంత్ చల్లా, సెక్రెటరీ రామకృష్ణారెడ్డి, దాతలు హిమబిందు రెడ్డి, బోడ అశ్విన్ రెడ్డి, జనహిత సంస్థ నిర్వాహకులు ఆర్. సతీష్ రెడ్డి, బోడ రఘుపతి రెడ్డి, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పి. శ్రీనివాస్ ప్రసాద్, రైతుబంధు సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, బాన్సువాడ సొసైటీ చైర్మన్ ఏరవాలా కృష్ణారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు, ఆస్పత్రి డాక్టర్లు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు మేరకు 19న పెన్షనర్స్ డే జరుపుకుంటున్నాం




### రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రామ్మోహన్రావు

**టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

పెన్షన్ అనేది ప్రాథమిక హక్కు అని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రోజును దేశవ్యాప్తంగా పెన్షనర్స్ డే నిర్వ హించుకుంటున్నారని అసోసియేషన్ అధ్యక్షుడు కే.రామ్మోహన్ రావు అన్నారు. దానిలో భాగంగానే నిజామాబాదులో ఈ నెల 19వ తేదీన న్యూ అంబేద్కర్ భవన్ లో పెన్షనర్స్ డే నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షుడు కే.రామ్మోహన్రావు, ప్రధాన కార్యదర్శి మధు సూదన్ కోశాధికారి ఈవిల్ నారాయణ ఆధ్వర్యంలో సంఘ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సభకు తెలంగాణ రాష్ట్ర సాధన రథ సారథి ప్రొఫెసర్ కోదండరాం ముఖ్య అతిథిగా హాజర వుతున్నారని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర నాయ కులు, జిల్లా అధికారులు అతిధులుగా హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్లు, రిటైర్డ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

## మంత్రి సీతక్క ను కలిసిన ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా అధ్యక్షుడు



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కను కామారెడ్డి జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా అధ్యక్షుడు బి.కొండయ్య మర్యాద పూర్వకంగా, శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ముందుగా మంత్రి సీతక్కకు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ లకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం, ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. తమకు న్యాయం చేకూరే విధంగా, రాష్ట్ర ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని, అధైర్య పడవద్దని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు హాసేన్, సభ్యులు నాగరాజు, లక్ష్మణ్, గంగారాం, బాలరాజ్, సిద్దు, రఘునాథ్, బాలారెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



**టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్**

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం బోధన్ పట్టణంలోని ఆర్.కె ఇంజినీరింగ్ కళాశాలను పరిశీ లించారు. సమీప భవిష్యత్తులో జరుగనున్న లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకునిఎన్నికల సంఘం మార్గ నిర్దేశం మేరకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఓట్ల లెక్కింపు, ఎన్నికల సామాగ్రి పంపిణీ ఈవీఎంలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ వంటి వాటికి అనువుగా ఉన్న కేంద్రా లను పరిశీలించేందుకు వీలుగా అదనపు కలెక్టర్ యాదిరెడ్డితో కలిసి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆర్.కె కళాశాలను సందర్శించారు. రవాణా, పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను పరిశీలన జరిపారు. నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్, స్ట్రాంగ్ రూమ్ ల కోసం అనువైన గదులను ప్రాథమికంగా పరిశీలించారు. తన వెంట ఉన్న అధికారులను, కళాశాల యాజమాన్యం ప్రతినిధులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో మరింత క్షుణ్ణంగా కళాశాల భవనాలను పరిశీలించి, సమగ్ర వివరాలతో నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట బోధన్ తహసీల్దార్ గంగాధర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## భూ పోరాట గడ్డపై కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి జన్మదిన వేడుకలు

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:**



అబ్దుల్లాపూర్మెట్ మండలం రావి నారాయణ రెడ్డి కాలనీ పేస్ త్రీ లో గురువారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి జన్మదిన వేడుకలు రంగారెడ్డి జిల్లా బిఓసి, ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి ప్రసాద్ ఆధ్వర్యంలో కన్నుల పండుగ గా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముత్యాల యాదిరెడ్డి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను సిపిఐ పార్టీ శ్రేణులు, భూదాన్ భూమిలో గుడిసెలు వేసుకున్న నిరుపేదల సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి ముఖ్యఅతిథిగా విచ్చేసి ముత్యాల యాదిరెడ్డికి కేక్ తినిపించారు. ఈ సందర్భంగా అందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ పేద ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు కొనసాగించే వ్యక్తి కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి అన్నారు. ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండు అనే నానుడిని పాటిస్తూ ఇల్లు లేని నిరుపేదల కోసం భూ పోరాటాన్ని కొనసాగిస్తున్న వ్యక్తి అని, ఇచ్చిన మాటకు కట్టుబడి వెన్ను చూపని వ్యక్తి ముత్యాల యాదిరెడ్డి అన్నారు. రావి నారాయణరెడ్డి కాలనీ పేస్ 3 లో భూ పోరాటంలో భాగంగా గత సంవత్సరం కాలంగా తన కుటుంబానికి సైతం దూరంగా ఉంటూ నీడలేని నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించాలని ఏకైక లక్ష్యంతో తనతో పాటుగా భూ పోరాటంలో పాల్గొంటూ విశ్రమించని వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రంగా రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరి సింగ్ నాయక్, సిపిఐ నాయ కులు ధూపం నిరంజన్, నరసింగం సుధాకర్, పొన్నాల యాదగిరి, కేతరాజు నరసింహ, పడసన బోయిన సైదులు, సరసం బాల్రెడ్డి, మహిళా సమాఖ్య నాయకురాలు వట్టి నవ నీత, దేవమ్మ, చందన, క్రాంతి, సుభద్ర, గుడిసెలు వేసుకున్న నిరుపేదలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి సన్మానించిన ఆర్.ఎం.పి పిఎంపి డాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

మాజీ స్పీకర్, మాజీ మంత్రి, తెలంగాణ నూతన అసెంబ్లీలో సీనియర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని బాన్సువాడ మండల పి.ఎం.పి, ఆర్ఎంపి, అసోసియేషన్ సంఘం ఆధ్వర్యంలో పూలమాల, జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఎల్లవేళల తాము వారి వెంటే ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి తో పాటు బాన్సువాడ మండల పీఎంపీ, ఆర్ఎంపి, అసోసియేషన్ అధ్యక్షుడు వై. వెంకటేష్ తో పాటు కార్యదర్శి సాయి కుమార్, ఆర్ఎంపి, పిఎంపి, డాక్టర్లు, తదితరులు, పాల్గొన్నారు.

## ఆటో కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి : పబ్లిక్ ఆటో యూనియన్ విజ్ఞప్తి

**టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:**

బాన్సువాడ డివిజన్ కేంద్రంలో పబ్లిక్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఎస్ఎస్ఎల్ డిగ్రీ కళాశాల ముందున్న మైదానం నుండి అంబేద్కర్ విగ్రహం నుండి ప్రధాన రహదారి గుండా ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి పబ్లిక్ ఆటో యూనియన్ ప్రతినిధుల బృందం ఆధ్వర్యంలో ఆర్డిఓ గారికి డిమాండ్లతో కూడిన వినతి పత్రం యువనైనది. ఈ సందర్భంగా పబ్లిక్ ఆటో యూనియన్ ప్రతినిధుల బృందం సభ్యులు మాట్లాడుతూ ముందుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని శుభాకాంక్షలు తెలుపుతూ, మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలో ఉన్న మహిళలందరికీ ప్రభుత్వ బస్సులు ఉచిత ప్రయాణం పెట్టినందున ఆటో కార్మికులు జీవన ఉ పాధి కోల్పోయినారు. కొందరు ఆటో కార్మికులు ఫైనాన్స్లో ఆటోలు తీసుకొని నడిపే వారికి ఆర్థిక భారం పెరిగి. ఫైనాన్స్ కట్టలేక తమ కుటుంబాన్ని నడపలేని పరిస్థితుల్లో కొందరు ఆటో కార్మికులు ఉన్నారని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఆలోచన చేసి. ఆటో కార్మికులను. రాష్ట్ర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని. వీరికి. పిఎఫ్. ఈఎస్ఐ. సౌకర్యంతో పాటు. ప్రతి నెల జీవనభృతి కింద పదివేల రూపాయలు ఇవ్వాలని. ఆటో కార్మికులకు అందరికీ. డ్రైవింగ్ లైసెన్స్ ఆటో. ఉన్నవారికి. ప్రభుత్వం. వడ్డీ లేని. రుణాలు ఐదు లక్షలు ఇవ్వాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ఆటో యూనియన్ ప్రతినిధులు భూషణ్ గౌడ్, మౌలానా, కమ్మరి ఆగమయ్య, తోపాటు బాన్సువాడ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ సీనియర్ జట్ల ఎంపికల ప్రక్రియ పూర్తి

### నాలుగు రోజుల సన్నద్ధ శిబిరం అనంతరం తుది జాబితా



**టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**

నిజామాబాద్ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాల సీనియర్ మహిళా పురుషుల జిల్లా జట్ల ఎంపికల ప్రక్రియ పూర్తయింది. ఆర్మూర్ లోని మామిడి పల్లి లో గల ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ లో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల సీనియర్ బాల్ బ్యాడ్మి ంటన్ క్రీడాకారుల ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికలకు నిజా మాబాద్, కామారెడ్డి జిల్లాల నుంచి సుమారు వంద మందికి పైగా మహిళ పురుషుల విభాగంలో పాల్గొన్నారు. వీరిని గట్లుగా విభజించి ప్రతిభ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కన బర్చిన క్రీడాకారులను ప్రాబబుల్స్ కు ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులకు ఈ నెల 18 నుంచి 21 వరకు సన్ అఫ్ ద శిక్షణ శిబిరం ఏర్పాటు చేయను న్నట్లు కార్యదర్శి బి. శ్యామ్ తెలిపారు. శిక్షణ శిబిరంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడా కారులను ఎంపిక చేసి తుది జట్టు జాబి తాను ఖరారు చేయనున్నారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడా కారులు ఈనెల 22 నుంచి 24వ తేదీ వరకు సికింద్రా బాద్లోని బాలానగర్ లో గల హెచ్ ఏ ఎల్ గ్రౌండ్ లో జరిగే 69వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపి యన్షిప్ కు పంపను న్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా బాల్ బ్యాడ్మి ంటన్ అసోసి యేషన్ అధ్య క్షుడు మానస గణేష్, పాఠశాల కరస్పాండెంట్ పద్మ, సంఘం ప్రధాన కార్యదర్శి బి. శ్యామ్, సంఘ సభ్యులు స్వప్న, గీత, వ్యాయ ఉపాధ్యాయులు సునీత, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి సభ్యులు కాసుల బాలరాజు నేతృత్వంలో జన్మదిన వేడుకలు..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



టీపీసీసీ సభ్యులు, బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ కాసుల బాలరాజ్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ బాన్సువాడ నియోజకవర్గ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి (చిన్న) జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ ఖలిక్ , పట్టణ అధ్యక్షులు మసని శేఖర్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అసద్ బిన్ మొసిన్ , అధికార ప్రతినిధి గుడాల నగేష్ , ప్యాక్స్ డైరక్టర్ రంజర్ల సాయిలు ,అజీమ్ , దాసరి శ్రీనివాస్ , శహబ్ , వెంకన్న , కొట్టంలా గంగాధర్ , రయాస్ , తదితరులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (15-12-23)f_times of varha main (13-2).qxd 12/15/2023 6:56 AM Page 4



# దివ్యాంగులు క్రీడల్లో పాల్గొనడం ఒక గొప్ప వరం

**ప్రాతినిధ్యం వహించిన వారు జయించి జీవించినట్లే**

**దివ్యాంగులకు సేవలందిస్తున్న సంస్థల నిర్వాహకులు అభినందనీయులు**

**జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి రసూల్ బి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



దివ్యాంగులు క్రీడల్లో పాల్గొనడం వారికి ఒక వరం లాంటిదని, వారిని అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని జిల్లా మహిళా, శిశు సంక్షేమ, వికలాంగుల, వయవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి రసూల్ బి అన్నారు.ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో గల అన్ని రకాల వికలాంగులకు, వికలాంగ విద్యార్థినీ విద్యార్థులకు గురువారం పాత కలెక్టర్ మైదానంలో ఆటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి సంక్షేమ అధికారిని ముఖ్య అతిథిగా హాజరై ఈ పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. దివ్యాంగులైనప్పటికీ సకలాంగుల మాదిరిగానే వారిలో ఎంతో నైపుణ్యత ఉందని, ఇలాంటి క్రీడ పోటీలు నిర్వహించడంతో వారిలో ఉన్న ప్రతిభా నైపుణ్యతలు వెలికి తీయవచ్చు అన్నారు. దివ్యాంగులు ఈ పోటీల్లో పాల్గొనడంతో వారు జయించి జీవించినట్లేనని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎంతో మంది వికలాంగులు ఉన్నారని వారికి సేవలు అందించడంతోపాటు విద్యా క్రీడా పోటీలు నిర్వహించేందుకు స్థానికంగా ఉన్న స్వచ్ఛంద సంస్థలు అలుపెరుగని సేవలు అందిస్తున్నాయన్నారు. దివ్యాంగుల పట్ల వారు చేస్తున్న సేవలను ప్రశంసించారు. ఇందులో భాగంగా స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్, ఏపీ ఫోరం, గ్రేసీ ఆర్గనైజేషన్ వంటి సంస్థలు దివ్యాంగులకు సేవలందిస్తూ వారి సంక్షేమం కోసం ఎంతో పాటు పడుతున్నారని కొనియాడారు. దివ్యాంగులలో ఆత్మస్థైర్యం పెంచేందుకు ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున జిల్లాస్థాయిలో ఈ పోటీలను నిర్వహిస్తున్నామని, దీనికి సహకరిస్తూ ఈ పోటీల విజయవంతానికి కృషి చేస్తున్న ఈ స్వచ్ఛంద సంస్థలను, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ పోటీలలో గెలుపొందిన వికలాంగ విద్యార్థినీ విద్యార్థులకు ఈనెల 19న అధికారికంగా నిర్వహించే ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా బహుమతుల ప్రదానం చేస్తారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు టి. రాజన్న, సాయిలు, డి.పి.యం, స్నేహ సొసైటీ సెక్రెటరీ ఎస్. సిద్దయ్య, గ్రేసీ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ శోభారాణి, ఏ.పి.ఫోరమ్ ప్రెసిడెంట్ స్వరూప, సుమారు 350 మంది పలు రకాల వికలాంగులు పాల్గొన్నారు. ఈ పోటీలకు వ్యాయామ ఉపాధ్యాయులు అనురాధ, కవిత, యాకూబ్, అనిత, జ్యోతి, కల్పన తదితరులు నిర్ణేతలుగా వ్యవహరించారు.

# అర్బన్ ప్రజల సమస్యలు తీర్చి వారికి సేవకుడిగా ఉంటా

**నగర అభివృద్ధికి మోడీ ప్రభుత్వం ద్వారా నిధులు తీసుకొస్తా**

**ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం అనంతరం దన్పాల్ సూర్యనారాయణ గుప్తా**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ గుప్తా ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ అర్బన్ నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదంతో తనను గెలిపించిన ప్రజలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ఇచ్చిన హామీలను ప్రతి ఒకటి నెరవేరుస్తానని, నగర ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తీరుస్తాను అని చెప్పారు. కేంద్రం లోని మోదీ ప్రభుత్వం ద్వారా నిధులు తీసుకొస్తా అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన 6గ్యారెంటీ పథకాలను అమలు చేయాలనీ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం, బలహీన వర్గాల అభ్యునతి కోసం పని చేయాలనీ అన్నారు. అర్బన్ ప్రజల గళం అసంబ్లీలో వినిపించి వారి సమస్యలు తీర్చి వారికీ సేవకుడిగా ఉంటాను అని హామీ ఇచ్చారు.

# మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మండల నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

రెవిన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ ,సమాచార శాఖ మంత్రుగా సచివాలయంలో బాధ్యతలు స్వీకరించిన పొంగులేటి శ్రీనివాస రెడ్డిని వారి ఛాంబర్‌లో చింతకాని మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసిన శుభాకాంక్షలు తెలిపిన కన్నెబోయిన సీతారామయ్య,తుమాటి సుధాకర్ రెడ్డి .

# ఏపూరి నాగేశ్వరరావు దాతృత్వం అభినందనీయం

**పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు.**



టైమ్స్ ఆఫ్ వార్త ఖమ్మం

రఘునాథపాలెం మండలం వేపకుంట్ల ప్రాథమిక పాఠశాల మరియు ఉన్నత పాఠశాలలోని 200 మంది విద్యార్థులకు పదివేల రూపాయల విలువగల భోజనం ప్లేట్లను, హెల్పింగ్ హాండ్స్ సంస్థ సభ్యులు ఏపూరి నాగేశ్వరరావు ఆర్థిక సహకారంతో అందజేయనై నది. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైవి మాట్లాడుతూ భోజనం చేయుటకు ప్లేట్లను సక్రమంగా వినియోగించుకోవాలని, భోజనం చేసే ముందు, చేసిన తర్వాత విధిగా చేతులను, ప్లేటును శుభ్రం చేసుకోవాలనితెలిపారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సర్వర్ మియా, నారాయణరావు మాట్లాడుతూ ప్లేట్లను అందజేసిన ఏపూరి నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, ఝాన్సీ రాణి, పద్మ, మల్లికార్జున్, రమేష్, న్ .రమాదేవి పాల్గొన్నారు.

# విగ్రహాలు లేని దేవాలయాలు మన గ్రంధాలయాలు



**రోటరీ సర్వీస్ ట్రస్ట్ మాజీ చైర్మన్, క్లబ్ మాజీ అధ్యక్షుడు ధర్మపురి సురేందర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గ్రంథాలయాలు విగ్రహాలు లేని మన దేవాలయాలు అని రోటరీ సర్వీస్ ట్రస్ట్ మాజీ చైర్మన్, క్లబ్ మాజీ అధ్యక్షుడు ధర్మపురి సురేందర్ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ నిజాంబాద్ ఆధ్వర్యంలో స్థానిక ఖలీల్ వాడిలో గల జిల్లా గ్రంథాలయంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో 6 పుస్తకాలు భద్రపరిచే అలమారాలు, 50 ఎస్ టైప్ కుర్చీలను విరాళంగా అందజేశారు. కార్యక్రమానికి రోటరీ సర్వీస్ ట్రస్ట్ మాజీ చైర్మన్, క్లబ్బు మాజీ అధ్యక్షుడు ధర్మపురి సురేందర్, గౌరవ అతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక కార్యకర్త అలమారాల దాత ఎన్. దినేష్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ధర్మపురి సురేందర్ మాట్లాడుతూ విగ్రహాలు లేని దేవాలయాలు మన గ్రంథాలయాలని, ఈ గ్రంథాలయాన్ని వినియోగించుకొని ఎందరో మహానుభావులు తమ జీవితంలో గుర్తింపు పొందారున్నారు. అదేవిధంగా నేటి విద్యార్థులు కూడా ఈ గ్రంథాలయాలను వినియోగించుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఆనాటి కాలంలో పెద్ద మనుషులు ముందు చూపుగా ఇలాంటి గ్రంథాలయాలను నిర్మించి ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. తదనంతరం గౌరవ అతిథిగా హాజరైన నల్ల దినేష్ రెడ్డి మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో యువత రోజు ఒక గంట సేపు గ్రంథాలయాలను వినియోగించుకోవాలని, వీటివల్ల సామాజిక స్పృహ, పఠణం వంటివి అలవాటు అవుతాయని ఆయన అన్నారు.

ఇవి ముఖ్యంగా నేటి పోటీ ప్రపంచంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి దోహదపడతాయని తెలిపారు. నిజామాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ నల్ల రుక్మారెడ్డి జ్ఞాపకార్థం అలమారాలను విరాళంగా అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ కార్యదర్శి ఎన్. ప్రసన్న కుమారి, బాబురావు, రోటరీ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ వెద్ ప్రకాష్ మిట్టల్, కార్యదర్శి జితేంద్ర మలాని, కోశాధికారి జ్ఞాన ప్రకాష్, దాతలు శ్రీరామ్ సోనీ, అడ్వకేట్ వసంతకుమారి, అడ్వకేట్ హరిప్రసాద్, సభ్యులు వీరేంద్ర పర్మర్, శ్రీనివాసరావు, ధన్పాల్ శ్రీనివాస్, సతీష్ షాహ్, బెజగం అశోక్, గ్రంథాలయ కార్యదర్శి బుగ్గారెడ్డి, లైబ్రేరియన్ తారక్, సహాయ లైబ్రేరియన్ రాజారెడ్డి, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి విజ్ఞాన్ హై స్కూల్ విద్యార్థి ప్రతిభ





టైమ్స్ ఆఫ్ వార్తా - సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని పద్మాజివాడి ఎక్స్ రోడ్డు లో గల శ్రీ సాయి విజ్ఞాన్ హై స్కూల్ పాఠశాల విద్యార్థి వంశీకృష్ణ పదవ తరగతి కామారెడ్డి జూనియర్ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో అండర్ 17 విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఆ విద్యార్థిని పాఠశాల యాజమాన్యం రవీందర్ రెడ్డి ప్రిన్సిపాల్ విష్ణు వర్ధన్, పీఈటి రామ్ సింగ్, నరేష్ మరియు అధ్యాపక బృందం సన్మానించారు.

# స్టేట్ లెవెల్ క్రికెట్ ఛాంపియన్షిప్‌కు జిల్లా జట్టు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రికెట్ ఛాంపియన్షిప్ పోటీలకు నిజామాబాద్ జిల్లా జట్టు పయనం అయింది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల్లో భాగంగా అండర్ 19 జూనియర్ కళాశాలల బాలుర జిల్లా జట్టు ఎంపిక ప్రక్రియ నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గుట్టలో గల అమ్మ వెంచర్ క్రికెట్ అకాడమీలో నిర్వహించారు. ఇందులో పాల్గొన్న క్రీడాకారులకు బౌలింగ్, బ్యాటింగ్, కీపింగ్, ఫీల్డింగ్ అంశాలలో ప్రతిభ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లా జట్టు ఈనెల 15 నుంచి 18 వరకు జోగులాంబ గద్వాల జిల్లాలో జరగనున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 19 స్టేట్ లెవెల్ క్రికెట్ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రాతినిధ్యం వహించనున్నారు. నిజామాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 19 జూనియర్ కళాశాలల క్రీడాల నిర్వహణ కార్యదర్శి మేకల గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎంపికలకు అకాడమీ కోచ్ చామకూర బాగారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు కృష్ణంరాజు నిర్ణేతలుగా వ్యవహరించారు.

# జిల్లా కేంద్రంలో జరిగిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

**పాల్గొన్న మాజీమంత్రి షబ్బీర్ అలీ, సిఎం సోదరుడు కొండల్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి



కామారెడ్డి జిల్లా కేంద్రంలో సత్య గార్డెన్ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం లో మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ దొరల పాలన పోయింది. తెలంగాణలో ప్రజల పాలన వచ్చింది. కామారెడ్డి నియోజక వర్గానికి ప్రత్యేక అధికారిని నియమించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని సి ఎం రేవంత్ రెడ్డి తెలిపారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోలో ఆరు పథకాలను అమలు చేస్తామని అన్నారు.



మొదటగా మహాలక్ష్మి పథకం నుండి ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేశామన్నారు. ఆరోగ్యశ్రీ 10 లక్షల వర్తింపు కూడా అమలు చేశామని మిగతా గ్యారంటీ పథకాలను 100 రోజుల్లో అమలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రతిపక్షాలు విమర్శలను తిప్పి కొట్టాలన్నారు. రైతుబంధు అనేది గతంలో కెసిఆర్ రైతుబంధుగా ప్రచారం చేశారని తెలిపారు. ప్రస్తుత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రైతుబంధు పంపిణి పై తెలంగాణ ప్రభుత్వం రైతుబంధు అందిస్తుందని చెప్పారు. సీఎం పేరు రేవంత్ రెడ్డి పేరు పెట్టవద్దని సూచించారని అన్నారు. తెలంగాణ ప్రజల త్యాగాల వల్ల ఏర్పాటయిందని, కెసిఆర్ కుటుంబం వల్ల తెలంగాణ రాలేదని తెలంగాణ ప్రజలు గ్రహించాలన్నారు. ఈ శాసనసభ ఎన్నికల్లో ఎంతో కృషి చేశారని, ఎంతో కష్టపడ్డారని వారికి కాంగ్రెస్ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో పార్టీ కోసం పనిచేసిన, నాయకులను, కార్యకర్తలను గుర్తించి తగిన పదవులను అందిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో తెలంగాణ ప్రజలకు మంచి రోజులు వచ్చాయన్నారు. అధిష్టానం రేవంత్ రెడ్డిని కామారెడ్డి లో పోటీ చేయాలని పేర్కొనడం వల్ల, తాను నిజామాబాద్ అర్బన్ లో పోటీ చేయాల్సి వచ్చిందన్నారు. రాబోయే 15 రోజుల్లో కామారెడ్డి నియోజకవర్గ ముఖ్య నాయకులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి పనులపై ప్రత్యేక సమావేశం హైదరాబాదులో నిర్వహిస్తారని తెలిపారు. కామారెడ్డి నియోజక వర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు కార్యక్రమాల పై చర్చించనున్నట్లు తెలిపారు. బి ఆర్ ఎస్ హాయంలో కామారెడ్డి లో అభివృద్ధి శూన్యం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి కొండల్ రెడ్డి మాట్లాడుతూ, కామారెడ్డి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు ఎంతో కష్టపడి పని చేశారన్నారు. షబ్బీర్ అలీ కార్యకర్తలను అధికారంలో ఉన్న, లేకున్నా ఆదుకుంటూ వచ్చారన్నారు. ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ వచ్చారన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గాంధీనగర్, ఇందిరా నగర్, టీచర్స్ కాలనీ, బతుకమ్మ కుంట, గోసంగి కాలనీ, బీడీ వర్కర్స్ కాలనీ, ఆర్.బి నగర్, వంటి కాలనీలో అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో వెన్నుదన్నుగా నిలిచిన ప్రతి పార్టీ కార్యకర్తకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఏ సమస్య వచ్చినా షబ్బీర్ అలీ దృష్టికి తీసుకురావాలని కొండల్ రెడ్డి కోరారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, ప్రముఖ పారిశ్రామికవేత్త తిమ్మయ్య గారి వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, ప్రభుత్వ మాజీ విప్ ఈరవత్రి అనిల్, మాజీ ఎమ్మెల్యే యూసుఫ్ అలీ, నిజామాబాద్ కాంగ్రెస్ అధ్యక్షులు మాణాల మోహన్ రెడ్డి, రామారెడ్డి మండల జడ్పిటిసి సభ్యుడు నా రెడ్డి మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ఇందు ప్రియా, గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, పండ్ల రాజు, మాజీ సీడీసీ చైర్మన్ కారంగుల అశోక్ రెడ్డి, గోనే శ్రీనివాస్, న్యాయవాది దేవరాజ్ గౌడ్, పంపరి లక్ష్మణ్, భిక్కనూరు మండల కాంగ్రెస్ నాయకులు మద్ది చంద్రకాంత్ రెడ్డి, బద్దం ఇంద్రకరణ్ రెడ్డి డిసిసిబి మాజీ చైర్మన్, ఎడ్ల రాజిరెడ్డి, బిబిపేట, రాజంపేట, రామారెడ్డి , మచారెడ్డి అద్యక్షులు, మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
15-12-2023



# గ్రీన్ సోల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బ్యాగులు, పాదరక్షల పంపిణీ





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

పిఆర్టియు ఎడపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఎడపల్లి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పాదరక్షలు పంపిణీ చేశారు. ఈమేరకు గ్రీన్ సోల్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో పిఆర్టియు మండల అధ్యక్షుడు పసుల అభిమన్యు ఆధ్వర్యంలో ఆశాఖ కార్యదర్శి శంకర్ సమన్వయంతో గురువారం ఎడపల్లి మండలంలోని తెలుగు మీడియం హైస్కూల్లో విద్యార్థులకు బ్యాగులు,పాదరక్షలు పంపిణీ చేశారు. పేద విద్యార్థుల కోసం గ్రీన్ సోల్ స్వచ్ఛంద సంస్థ సహకారం ఎంతో అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. అనంతరం పలువురు జిల్లా నాయకులకు ఎడపల్లి పిఆర్టియు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ గౌడ్, గౌరవ అధ్యక్షులు ఇల్తపు శంకర్, పత్రికా సంపాదక సభ్యులు జలంధర్, సమన్వయ కమిటీ అధ్యక్షులు మురళి, ప్రచార కమిటీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బోధన్ డివిజన్ అధ్యక్షుడు అంబెల్లి శంకర్,మండల, రాష్ట్ర నాయకులు సాయిలు, శ్రీనివాస్ రెడ్డి, గోపాలకృష్ణ,నర్సయ్య, ఫరీద్, వేణు,మజారుద్దీన్, గంగా కిషన్, నూర్జహాన్ బేగంతో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు ఉన్నారు.



# పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన

### పిసిసి డెలికేట్ డాక్టర్ కూనీ పూర్ రాజారెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త ం బాన్సువాడ:

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రాష్ట్ర పంచా యతీ రాజ్ శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన మంత్రి సీతక్కను గురువారం రాష్ట్ర సచి వాలయం ఆవరణలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ తో కలిసి మర్యాద పూర్వ కంగా పుష్ప గుచ్ఛం అందించి అభినందనలు శుభా కాంక్షలు తెలియజేసిన పిసిసి డెలికేట్ కూనీ పూర్ రాజారెడ్డి. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు, ఉన్నారు.

# అయోధ్య రామ జన్మభూమి శ్రీరామచంద్రుని అక్షితలు

## బైక్ ర్యాలీ గా ఊరేగింపు

టైమ్స్ అఫ్ వార్త - యాదాద్రి

శ్రీ రామ జన్మభూమి తీర్ధ క్షేత్ర మైన అయోధ్య పట్టణానికి చెందిన పూజిత అక్షితలను విశ్వహిందూ పరిషత్ భువనగిరి పట్టణం లో స్వాగత ర్యాలీనీ స్థానిక శబరి నగర్ అయ్యప్ప దేవాలయం నుంచి అక్షింతల కలశాన్ని బైక్ ర్యాలీ ఊరేగింపుగా పట్టణ పురవీధుల గుండా ఆజాద్ రోడ్ లోని శ్రీరామ భక్తభజన మండలికి ఆదివారం చేరుకుంది. అయోధ్య నుంచి తెచ్చిన కలశాన్ని అలంకరించి ప్రత్యేక వాహనంపై ఊరేగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత సహ కార్యదర్శి తోట భాను ప్రసాద్ మాట్లాడుతూ జనవరి 1 వ తేదీ నుంచి ప్రతి ఇంటింటికి గడపగడపకు అయోధ్య నుంచి తెచ్చిన అక్షితలు మరియు రామ మందిర ఫోటో, రామజన్మభూమి తీర్థ క్షేత్ర వారి నివేదన పత్రాలను ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పోత్నక్ రాఘవేందర్ జిల్లా కార్యదర్శి సుక్కల శ్రీశైలం యాదవ్, జిల్లా కోశాధికారి చామ రవీందర్, కోకల సందీప్, పట్టణ అధ్యక్షులు కేమోజు మల్లికార్జున చారి, కార్యదర్శి సాల్వేరు వేణు, సహకార్యదర్శి దొమ్మాట ప్రసాద్, సత్సంగ్ సతీష్ బజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ మేకల భాను, కో కన్వీనర్ మార్క శ్రవణ్, భువనగిరి పట్టణ కన్వీనర్ పొన్నాల వినయ్, బిజెపి జిల్లా అధ్యక్షులు పీవీ శ్యామ్ సుందర్ రావు, బిజెపి రాష్ట్ర నాయకులు నర్ల నర్సింగ్ రావు, పడమటి జగన్మోహన్ రెడ్డి, భువనగిరి మున్సిపల్ కౌన్సిలర్లుమాయ దశరథ, రత్నపురం బలరాం నరసింహ చారి, రమేష్ కోటి బజరంగ్దళ్ గోరక్ష ప్రముఖ్ నమిలే నవీన్, గుండెబోయిన శంకర్, వి హెచ్ పి మండల అధ్యక్షులు కుండే శ్రీరాములు, కార్యదర్శి రెడ్డబోయిన బాలరాజు, వి హెచ్ పి భువనగిరి ప్రఖండ



సంఘటన కార్యదర్శి పూస శ్రీనివాస్, ఏబీవీపీ సుర్వి మణికంఠ, హిందు వాహిని రత్నపురం ప్రవీణ్ ,రామ్ రాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ కవితను కలిసిన ప్రముఖ సినీ దర్శకుడు జీవన్ రెడ్డి, హీరో సందీప్



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రముఖ సినీ దర్శ కుడు జీవన్ రెడ్డి, హీరో సందీప్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవితను తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆరోగ్య పరి స్థితి గురించి వారు వాకాబు చేశారు. కేసీఆర్ త్వరగా కోలు కావాలని ఆకాంక్షించారు. సం పూర్ణ ఆరో గ్యంతో అతిత్వరలో ప్రజాసేవలోకి వస్తారని ఆశి స్తున్నామని తెలిపారు. కవితను కలి సిన వారిలో జీవన్ రెడ్డి,సందీప్ తో పాటు భారత్ జాగృతి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ రావు ఉన్నారు.

# ఈశా ..మహేశా.. అక్రమ నిర్మాణాలను అడ్డుకునేదేవరు..?

**కెపిహెచ్‌బిలో అక్రమ సెల్లార్‌లు, అదనపు అంతస్తులు**


**పట్టించుకోని అధికార యంత్రాంగం..**

**బల్దియా ఆదాయానికి భారీ మొత్తంలో గండి..**

**చోద్యం చూస్తున్న అధికారులు..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

బంతిలో ఏ మూల కూర్చున్నా వడ్డించేవాడు మనవాడైతే అన్న చందంగా అక్రమ నిర్మాణాలు ఆపాల్సిన అధికారులే మనవారైతే మాకెవరు అడ్డు అన్న చందంగా రెచ్చిపోతున్న అక్రమ నిర్మాణదారులు. కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాలలో నిబంధనలకు విరుద్ధంగా తూట్లు పొడుస్తూ యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు. కళ్లెదుటే అక్రమ నిర్మాణాలు చేస్తున్నా అడ్డుకోవలసిన సంబంధిత అధికారులు అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపణలు, వెల్లువెత్తుతున్నాయి. కూకట్ పల్లి నియోజకవర్గం కెపి హెచ్ బి డివిజన్ పరిధిలో ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతూ కడుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై కొరడా చూపించాల్సిన సెక్షన్ అధికారులు అక్రమ వసూళ్లకు పాలుడుతూ నిర్మాణదారులకు అడ్డదారుల్లో అనుమతులు ఇస్తూ అక్రమ నిర్మాణార్ధారులకు సహకరిస్తున్న ఆరోపణలు ఉన్నాయి. అక్రమ నిర్మాణాలకు అక్రమ షెడ్లకు జెండా ఊపుతూ ఆడిందే ఆట పాడిందే పాటగా వ్యవహరిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. ఈ క్రమంలో టౌన్ ప్లాన్ అధికారులు నిర్మాణదారులు మధ్య జరుగుతున్న తతంగాన్ని వివరణాత్మకంగా మీరు కొట్టినట్టు నటించండి మేము తిట్టినట్టు నటిస్తామన్న చందంగా టౌన్ ప్లానింగ్ విభాగంలో వ్యవహరిస్తున్న తీరు ఉన్న అధికారుల దృష్టికి చెప్పకనే చెబుతున్నారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు జిఎంసి అధికారులకు ఎన్ని మొట్టికాయలు వేసినా నామమాత్రం నటిస్తున్న సర్కిల్ అధికారులు నిద్ర విడకపోవడం స్థానిక ప్రజలను విస్మయానికి గురిచేస్తోంది. స్థానికులు ఎన్ని ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు వాటిని బుట్ట దాఖలు చేస్తున్నారు. కేవలం ఫిర్యాదులను పరిగణలోకి తీసుకున్న సంబంధిత అధికారులు తాత్కాలికంగా డామేజ్ లు చేస్తూ పైగా వారికే సహకరిస్తున్నారు. ఇటీవల కాలంలో కె పి హెచ్ బి డివిజన్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలుహౌచేపడుతూ, వ్యాపార వాణిజ్య కేంద్రాలుగా మారుస్తున్నారు. ప్రధానంగా జీప్లస్ -1, జిప్లస్ -2, జిప్లస్ -4 అనుమతులు తీసుకుని అదనపు ఏడు అంతస్తుల తోపాటు పెంట్‌హౌస్లు, సెల్లార్లు నిర్మిస్తున్నా పట్టించుకునే నాథుడే లేకపోవడం శోచనీయం. మరోవైపు ఎలాంటి అనుమతులు లేకుండా సాగుతున్న నిర్మాణాల పట్ల అధికారులు ఉదాసీన వైఖరిని అవలంభిస్తున్నారనే ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. కింది స్థాయి సిబ్బంది చేతివాటం సర్కిల్ పరిధిలోని డివిజన్లలో టౌన్ ప్లానింగ్‌హౌ విభాగంలో అనధికారికంగా విధులు నిర్వహిస్తున్న




కొంతమంది తమ జేబులుని పంపు కోవడంలో సిద్ధహస్తులుగా మారారనే అరోపణలు వెలువెత్తుతున్నాయి. ఏకంగా టౌన్ ప్లానింగ్ అధికారులకే ఎగనామం పెడుతూ పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలిసింది. అంతస్తుకింత, పెంట్‌హౌసు ఇంత అంటూ లెక్కలు కట్టి అందినకాడికి దండుకుంటున్నారని తెలుస్తోంది. ఆయా డివిజన్లలో అక్రమ నిర్మిణాలను ప్రోత్సహించే విధంగా వ్యవహరి స్తున్న అనధికార సిబ్బందిపై చర్యలు తీసుకోకపోగా వారికే ఇటీవల కాలంలో ప్రధాన బాధ్యతలను అప్పగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తుండడం కొసమెరుపు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు స్పందించి అక్రమాల కు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు

### అబ్దుల్లాపూర్ మెట్ తాహాశీల్దార్ రవీందర్ దత్తు హెచ్చరిక

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదని వారిపై కఠిన చర్యలు తప్పవని అబ్దుల్లాపూర్ మెట్ తహాశీల్దార్ రవీందర్ దత్తు హెచ్చరించారు. అబ్దుల్లాపూర్మెట్ మండలం గౌరెల్లి గ్రామం ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 206,208 లో ప్రభుత్వ భూమి అని సూచిక బోర్డులు ఏర్పాటు చేసిన కొందరు భూకబ్జాదారులు అట్టి ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో విషయం తెలుసుకున్న రెవిన్యూ అధికారులు అక్కడకు చేరుకొని అక్రమ నిర్మాణాలతో పాటుగా సిసి రోడ్డును కూల్చివేయడం జరిగింది. రవీందర్ దత్తు మాట్లాడుతూ ప్రభుత్వ భూముల కబ్జాకు పాల్పడే వ్యక్తులు ఎంతటి వారైనా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.




# సమాఖ్య నిర్మాణాన్ని కాపాడుకునేందుకే..



### రాష్ట్ర ఆర్థిక వ్యవహారాల్లో కేంద్ర జోక్యాన్ని సవాలుచేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించటంపై కేరళ సీఎం

తిరువనంతపురం: కేంద్రంపై సుప్రీంకోర్టులో పోరాటాన్ని 'చారిత్రాత్మక యుద్ధం'గా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అభివర్ణించారు. సమాఖ్య నిర్మాణాన్ని కాపాడుకునేందుకే ఈ చర్య తీసుకున్నామన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవహారాల్లో కేంద్ర ప్రభుత్వ జోక్యాన్ని సవాలు చేస్తూ కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. కొట్టాయం జిల్లాలో గురువారం జరిగిన నవకేరళ సదస్సులో పాల్గొన్న విజయన్ మీడియాతో మాట్లాడారు. కేరళను ఆర్థికంగా తీవ్ర సంక్షోభంలోకి నెట్టేందుకే కేంద్రం 'వివక్షపూరితమైన, ప్రతీకార చర్యలు' చేపడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పునరుద్ధరించాలనే ఉద్దేశంతోనే సుప్రీంకోర్టును ఆశ్రయించామన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవహారాల్లో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా జోక్యం చేసుకుంటోందని పిటిషన్‌లో పేర్కొన్నామని అన్నారు. ఎగ్జిక్యూటివ్ చర్యలతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ ప్రక్రియపై నియంత్రణ తీసుకుందని, రాష్ట్రానికి రుణాలు తీసుకునే సొంత ఆర్థిక వ్యవస్థలను నియంత్రించే అధికారంలో జోక్యం చేసుకుంటోందని అన్నారు. కేంద్రం చర్యల వల్ల ఏర్పడిన సంక్షోభాన్ని తగ్గించడానికి కేరళకు తక్షణమే రూ.26,226 కోట్లు కావాల్సి వుందని అన్నారు. సంక్షోభాన్ని అధిగమించేందుకు ఇది సరిపోదని, కేంద్రం తీసుకున్న చర్యల వల్ల వచ్చే ఐదేళ్లలో రూ. 2 లక్షల కోట్ల నుండి రూ. 3 లక్షల కోట్ల రవకు నష్టం వాటిల్లుతుందని అంచనా. ఇది ఐదేళ్ల కాలంలో రాష్ట్ర జిడిపిలో 20 శాతం నుండి 30 శాతం వరకు ఉంటుంది. దీని నుండి బయటపడకపోతే.. పరిమిత వనరులతో అభివద్ధి చెందుతున్న రాష్ట్రాన్ని దశాబ్దాల తర్వాత కూడా కోలుకోలేని సంక్షోభంలోకి నెట్టివేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాత్మక యుద్ధంలో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపక్షాలు, కేరళ సొసైటీ మద్దతుగా నిలవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో ఎలాంటి కోతలు ఉండవని ఓ ప్రశ్నకు సమాధానమిచ్చారు.

TIMES OF VARTHA (15-12-23)f_times of varha main (13-2).qxd 12/15/2023 6:56 AM Page 6





టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
15-12-2023



## అంగన్‌వాడీలకు సీతక్క తీపి కబురు

(మొదటి పేజీ తరువాయి)..



ఇప్పటి వరకు మినీ అంగన్‌వాడీలుగా ఉన్న కేంద్రాలను ప్రధాన అంగన్వాడీ కేంద్రాలుగా మారుస్తూ రూపొందించిన దస్త్రంపై తొలి సంతకం చేశారు. ఈ నిర్ణయంతో 3,989 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ప్రధాన అంగన్వాడీ కేంద్రాలుగా మారనున్నాయి. మరోవైపు అంగన్‌వాడీ టీచర్లకు కూడా మంత్రి సీతక్క తీపి కబురు అందించారు. అంగన్‌వాడీ టీచర్ల జీతాలు పెంచుతూ నిర్ణయించిన ఫైల్ మీద కూడా సంతకం పెట్టారు. మొదటి సంతకంతోనే తమ జీతాలు పెంచడంపై అంగన్‌వాడీ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎంపిగా పోటీ చేస్తా

(మొదటి పేజీ తరువాయి)..

ఎమ్మెల్యేలను కలిసిమెలిసి పనిచేస్తామన్నారు. కాంగ్రెస్, ఎంఐఎంలు ఒక్కటే అని కీలక వ్యాఖ్యలు చేస్తూ అక్బరుద్దీన్ ముందు తాము ఎమ్మెల్యేగా ప్రమాణం చేయమని చెప్పామని ఆ మాటకు కట్టుబడి ఉండి స్పీకర్ గడ్డం ప్రసాద్ ముందు ప్రమాణం చేశామని తెలిపారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన గ్యారె%శీ%టీలను కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా అమలు చేస్తోందని ప్రశ్నించారు. ఇక కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై మా యుద్ధం మొదలైందన్నారు.

## శాసనసభ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)..



అన్నారు. దీనికి సహకరించిన స్వపక్ష, విపక్ష, మిత్రపక్ష సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కలిసి పనిచేద్దామని సభ్యులకు ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం అర్ధవంతంగా చర్చలు జరిగేలా..ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే దిశగా స్పీకర్ సలహాలు, సూచనలు ఇస్తారని ఆశిస్తున్నామన్నారు. ప్రజా సమస్యలపై లోతుగా చర్చిండానికి సభలో గౌరవ సభ్యులకు అధిక సమయం ఇవ్వాలని కోరారు. గౌరవసభ్యులందరూ సభామర్యాదలను పాటిస్తూ వారి హక్కులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### సభ అందరిదీ..హక్కులను కాపాడే బాధ్యత స్పీకర్‌ది : కేటీఆర్

సభ అందరిదనీ, ప్రతి సభ్యుడి హక్కులను కాపాడేలా, ప్రజల తరఫున మాట్లాడేవారి గొంతును వినిపించేలా బాధ్యతను సమర్ధవంతంగా స్పీకర్ నిర్వర్తించాలని బీఆర్ఎస్ సభ్యులు కల్వకుంట్ల తారకరామారావు ఆకాంక్షించారు. ఎంపీటీసీ నుంచి శాసనసభాధిపతి వరకు ఎదిగిన స్పీకర్ ప్రసాద్ కుమార్ రాజకీయ ప్రస్థానం అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఆయన తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేశారని గుర్తుచేశారు. ఉద్యమ సమయంలో మంత్రిగా ఆయన సిరిసిల్లకు వచ్చారని, కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేశారని కొనియాడారు. మాజీ స్పీకర్లు మధుసూదనా చారి, పోచారం శ్రీనివాస్ రెడ్డి నెలకొల్పిన సాంప్రదాయా లను, కాపాడిన విలువలను పరిరక్షించాలని కోరారు.

## దద్దరిల్లిన పార్లమెంట్

(మొదటి పేజీ తరువాయి)..

కాంగ్రెస్‌కు, ఇద్దరు సిపిఎంకు, ఒక్కరు సిపిఐకు, ఇద్దరు డిఎంకెకు చెందిన వారు ఉన్నారు. టిఎంసికి చెందిన రాజ్యసభ సభ్యులు డెరెక్ ఒబ్రియన్ కూడా ఈ వేటుపడ్డ వారిలో ఉన్నారు. ఒక్కరోజు క్రితం పార్లమెంట్‌లో తీవ్రస్థాయి భద్రతా వైఫల్యం , యువకుల దాడి ఘటన తరువాత గురువారం ఉదయం సభలు ఆరంభం అయ్యాయి. ఉభయసభల్లోనూ ప్రతిపక్షాలు బుధవారం నాటి ఘటనపై ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పార్లమెంట్‌లో అసాధారణ స్థాయిలో జరిగిన భద్రతా వైఫల్యం దేశవ్యాప్త కలకలానికి దారితీసింది. మరి భద్రతా వ్యవస్థ ఏం చేస్తోంది. ఎక్కడ లోపాలు తలెత్తాయి? అడ్డగోలుగా విజిటర్స్ పాస్ వెలువరించిన మైసూరు బిజెపి ఎంపిపై చర్య తీసుకున్నారా? అని విపక్ష సభ్యులు లోక్‌సభలో, రాజ్యసభలో డిమాండ్‌కు దిగారు. హోం మంత్రి అమిత్ షా నుంచి ప్రకటనకు పట్టుపట్టారు. ముందుగా తమకు తగు సమాదానం ఇవ్వాల్సి ఉందని చెపుతూ వెల్‌లోకి దూసుకువెళ్లారు. దీనితో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషీ ఎంపిల సస్పెన్షన్‌కు తీర్మానం ప్రవేశపెట్టారు. కొందరు సభ్యులు వ్యవహరించిన తీరు పూర్తిగా సభా నిబంధనల ఉల్లంఘనల పరిధిలోకి వచ్చిందని, వీరిని ఈ సెషన్ అంతా బహిష్కరించాలని తీర్మానం చేయగా దీనికి సభలు ఆమోదం తెలిపాయి. ఇప్పుడు సస్పెండ్‌కు గురైన ఎంపిలలో కాంగ్రెస్ ఎంపిలు మాణిక్యం ఠాగూరు, ఎండిజావెద్, వికె శ్రీకందన్, బెన్నీ బెహనాన్, డిఎంకె సభ్యులు కనిమొళి, ఎస్‌పి పార్థిబన్, సిపిఎం ఎంపిలు పిఆర్ నటరాజన్, ఎస్ వెంకటేశన్, సిపిఐకి చెందిన కె సుబ్బరాయన్ ఉన్నారు. పార్లమెంట్ నుంచి ఒకేసారి ఇంత మంది ఎంపిలను సస్పెండ్ చేయడం తీవ్ర సంచలనానికి దారితీసింది. అయితే డిఎంకె సభ్యుడు పార్ధిబన్‌ను పొరపాటున సస్పెండ్ చేశామంటూ ఆ తరువాత ఆయన సస్పెన్షన్‌ను ప్రభుత్వం ఉపసంహరించుకుంది.



## నాడు కోమటిరెడ్డి బ్రదర్స్ ప్రధాన అనుచర వర్గం

# నేడు భువనగిరి బిఆర్ఎస్ నేతలు

### త్వరలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్న బిఆర్ఎస్ జంపు జిలానీలందరు కాంగ్రెస్ నేతలే ?

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

మరో ఆరు నెలల్లో పార్లమెంట్ ఎన్నికలు జరుగునున్న నేపథ్యంలో భువనగిరి నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీలో పలు సంచనాలు చోటు చేసుకోనున్నాయి. గత 40 సంవత్స రాలుగా భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కొమ్మిడి నరసింహారెడ్డి ఓటమిపాలైన అనంతరం ఎన్ టి రామారావు తెలుగుదేశం పార్టీనీ స్థాపించిన అనంతరం మాజీ హెూం శాఖ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి సుదీర్ఘకాలంగా ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా( హెూం మంత్రిగా పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా) కొనసాగారు. అతని అకాల మరణా నంతరం అతని సతీమణి ఎలిమినేటి ఉమామాదిరెడ్డి ఈ నియోజకవర్గ ఎమ్మెల్యేగా, మంత్రిగా కొనసాగారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం భువనగిరి మలిదశ ఉద్యమానికి పురుడు పోసుకున్నది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పురుడు పోసుకున్న మలిదశ ఉద్యమానికి భువనగిరి కేంద్రంగా ప్రజా ఉద్యమాలకు నాది పలికింది. నాటి బిఆర్ఎస్ రాష్ట్ర యువజన సంఘాల అధ్యక్షులు జీట్టా బాలకృష్ణారెడ్డి సారథ్యంలో తెలంగాణ ఏక రాష్ట్ర ఉద్యమ రణభేరిని మ్రోగించారు. అంతేగాక తెలంగాణ సాంప్రదాయ వంటకాలు, రైలు రోకో, రాస్తారోకోలు పంటవార్పులు వంటి కార్యక్రమాలతో పాటు తెలంగాణ సాంప్రదాయ పండుగలు,ఆట పాట, బోనాల పండుగలు, పీర్ల పండుగ, కోలాటాలు వంటి కార్యక్రమాలను పురుడు పోసుకున్నది భువనగిరి గడ్డ. 2009లో జరిగిన ఎన్నికల్లో జిట్టా బాలకృష్ణారెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా భువనగిరి నియోజకవర్గం నుండి బరిలో ఉండి సుమారు 44 వేల ఓట్లు సాధించి ఓటమి పాలయ్యారు, అనంతరం కోమటిరెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. కాగా గత పది సంవత్సరాలుగా భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా టిఆర్ఎస్ అభ్యర్థి పైళ్ళ శేఖర్ రెడ్డి కొనసాగుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి పై ఆయన పోటీ చేసి ఓటమి పాలయ్యారు, అప్పట్లో కొన్ని అనివార్య పరిస్థితులలో నియోజకవర్గానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నేతలు అందరూ టిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ ప్రజా ప్రతినిధులుగా కొనసాగారు. ఎప్పుడైతే బి.ఆర్.ఎస్ అభ్యర్థి పైళ్ళ శేఖర్ రెడ్డి ఓటమి పాలైన అనంతరం భువనగిరి నియోజకవర్గం లోని భువనగిరి, భువన గిరి మండలం, బీబీనగర్ పోచంపల్లి వలిగొండ మండలాలకు చెందిన అనేకమంది సీనియర్ బి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు



సమాచారం. ఈ నేతలందరూ గతంలో కోమటిరెడ్డి బ్రదర్స్ కు ప్రధాన అనుచరులేనని, వారి చేరికలతో కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గంలో బలపడే అవకాశాలు మెండుగా ఉన్నాయని పలువురు భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరే బి ఆర్ ఎస్ నాయకులందరూ గతంలో బలమైన నాయకులే. కొందరైతే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రధాని అనుచులు కాగా, మరికొందరు ప్రముఖ నాయకులు తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి గతంలో ప్రధాన అనుచరులుగా ఆయన ఎంపీ గా గెలిచేందుకు కృషి చేసిన వారు ఉండటం విశేషం.

## కీలక శాఖలకు

# కొత్త సారథులు

### హెచ్ఎండిఏ జాయింట్ కమిషనర్‌గా ఆమ్రపాలి, మూసీ అభివృద్ధి సంస్థ ఇన్‌చార్జి ఎండిగా అదనపు బాధ్యతలు ఇంధనశాఖ కార్యదర్శిగా అలీ ముర్తుజా రిజ్వీట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండిగా అదనపు బాధ్యతలు వైద్యారోగ్యశాఖ ముఖ్యకార్యదర్శిగా శైలజా రామయ్యర్ పలువురు ఐఎఎస్‌లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :




రాష్ట్రంలో ప లువురు ఐఎఎస్ అధికారులు బ దిలీ అయ్యారు.గురువారం ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. అం దరు ఊహించినట్లుగా యు వ ఐఏఎస్ అధికారిణి అమ్రపాలికి హెచ్ఎండిఏజాయింట్‌కమిషనర్‌తో పా టు, మూసీ అభివృద్ధి సంస్థ ఇన్‌చార్జ్ ఎండీగా అదనపు బా ధ్యతలుకూడా కేటాయించా రు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఓఎస్డీగా కృష్ణ భాస్క ర్, ఇందన శాఖ కార్యదర్శిగా అలీ ముర్తుజా రిజ్వీని నియమించింది. దీంతో పాటు ట్రాన్స్ కో, జెన్‌కో సిఎండిగా అదనపు బాధ్యతలు అ ప్పగించింది. వ్యవసాయ శాఖ డైరెక్టర్‌గా బి. గోపి, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యర్, ట్రాన్స్‌కో సంయుక్త ఎండీగా సందీప్‌కుమార్ ఝూ, ఉత్త ర డిస్కమ్ సిఎండిగా కర్ణాటి వరుణ్‌రెడ్డి, దక్షిణ డిస్కమ్ సిఎండిగా ముషారప్ అలీ బాధ్యతలుఅప్పగించారు. ఇటీవలే విద్యుత్ శాఖలో ప్రభాకర్‌రావు రాజీనామా తో ఎక్కువగా బదిలీలు ట్రా న్స్‌కో, జెన్‌కోలో జరిగాయి.

### మాజీలకు భద్రత తొలగింపు

మాజీ మంత్రులు, మాజీ ఎంఎల్ఎలకు భద్రతను తొలగించింది. ఈ మేరకు పోలీస్ శాఖను ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు మాజీ మంత్రులు, మాజీ ఎంఎల్ఎలకు పోలీసు శాఖ గన్‌మెన్స్‌ను విత్‌డ్రా చేసిం ది. కొత్తగా ఎన్నికైన ఎంఎల్ఎలకు

## ఆ భూమి హెచ్ఎండిదే

### శంషాబాద్ లోని 181 ఎకరాల భూములపై హైకోర్టు కీలక తీర్పు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తప్పుడు భూరికార్డు సృష్టించిన ప్రభుత్వ భూములను ఆక్రమించిన అక్రమార్కుల తీరును రాష్ట్ర హైకోర్టు తప్పు పట్టి వారి రిట్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఆ భూములు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ (హెచ్ఎండిఎ)కు చెందుతాయని గురువారం (డిసెంబర్ 14) తీర్పు ఇచ్చింది. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో హెచ్ఎండిఎకు ఉన్న 181 ఎకరాల భూముల్లో దాదాపు 50 ఎకరాల భూమిని కబ్జా చేసేందుకు గత కొన్ని రోజులుగా కొందరు ప్రయత్నించారు. సంబంధంలేని సర్వే నెంబర్లను చూపి హెచ్ఎండిఎ ఆధీనంలో ఉన్న భూముల్లో పొజిషన్ కోసం ప్రయత్నించారు. రాష్ట్ర ప్రభుత్వం, హెచ్ఎండిఎ మెట్రోపాలిటన్ కమిషనర్, హెచ్ఎండిఎ ఎస్టేట్, లీగల్, ఎన్ఫోర్స్ మెంట్ ఉన్నతాధికారులు భూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, న్యాయపరమైన అంశాలను పరిగణలోకి తీసుకొని గత ఏడాది కాలంగా హైకోర్టులో తమ వాదనలు వినిపిస్తున్నారు. వాద ప్రతి వాదనల అనంతరం హైకోర్టు డివిజనల్ బెంచ్ నవంబర్ 18 వ తేదీన తీర్పును రిజర్వ్ ఫర్ ఆర్డర్స్‌లో పెట్టింది. తుది తీర్పును గురువారం (డిసెంబర్ 14) హైకోర్టు వెల్లడించింది. ఆక్రమణదారుల రిట్ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నట్లు వెల్లడించింది.

### పూర్వాపరాలు ఇవీ

శంషాబాద్‌లోని 181 ఎకరాల భూములను హెచ్ఎండిఎ 1990 సంవత్సరంలో ఆనాటి అవసరాల నిమిత్తం ట్రక్ టెర్మినల్ పార్క్ ఏర్పాటు కోసం ల్యాండ్ ఎక్విజైజేషన్ (ఎల్ఏ) కింద హెచ్ఎండిఎ తీసుకుంది. శంషాబాద్‌లోని ఈ భూములపై హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండిఎ)కి సర్వహక్కులున్నాయి. ఇక్కడి భూముల్లోని దాదాపు 20 ఎకరాల్లో హెచ్ఎండిఎ నర్సరీ పని చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హెచ్ఎండిఎకు సంబంధించిన 181 ఎకరాల్లో రెండు ఎకరాల భూమిని ఆ పరిసరాల ప్రజల సౌకర్యార్థం వెజ్, నాన్ వెజ్ మార్కెట్‌కు కేటాయించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మున్సిపాలిటీలను ఏర్పాటు చేసిన నేపథ్యంలో శంషాబాద్ మున్సిపల్ ఆఫీసు నిర్మాణం కోసం హెచ్ఎండిఎకు సంబంధించిన ఈ భూముల నుంచి ముప్పై గుంటల భూమిని కేటాయించడం జరిగింది. అనంతర కాలంలో హెచ్ఎండిఎకు ఉన్న 181 ఎకరాల భూముల్లో దాదాపు 50 ఎకరాల భూమిని కబ్జా చేసేందుకు గత కొన్ని రోజులుగా కొందరు ప్రయత్నించారు. తాజాగా హైకోర్టు తీర్పు ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది.


జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
15-12-2023


## యానిమల్ సినిమాతో స్టార్ బన్‌గయా !



ఇప్పుడు సెలబ్రిటీ పేర్లలో ఎక్కువగా ఎవరని అంటే త్రిప్తి డిమ్రి అని అంటున్నారు. ఈమె పేరు కొన్ని రోజులవరకు అంతగా ఎవరికీ తెలియదు, కానీ యానిమల్' సినిమా విడుదలయ్యాక రాత్రికి రాత్రే స్టార్ అయ్యారు. ఇంతకీ ఈమె ఆ సినిమాలో కథానాయికగా నటించలేదు, రెండో సగంలో మాత్రమే చిన్న పాత్రలో కనపడుతుంది. మరి ఈమెకి ఎందుకు క్రేజ్ అంటే, ఆమె చేసిన సన్నివేశం అటువంటిది మరి. త్రిప్తి డిమ్రి 'యానిమల్' లో కథానాయకుడు రణబీర్ కపూర్ తో ఒక నగ్న సన్నివేశంలో నటించి సంచలనం సృష్టించింది. అంతకు ముందు ఆమె కొన్ని హిందీ సినిమాలు, అలాగే వెబ్ సిరీస్ చేసినా ఆమెకి ఇంతగా పేరు రాలేదు, కానీ ఈ 'యానిమల్' సినిమాలో చేసిన ఆ ఒక్క సన్నివేశానికి ఆమెకి విశేష గుర్తింపు వచ్చేసింది. దీంతో ఇప్పుడు అంతా ఆమె ఎవరు అంటూ వెతుకులాట ప్రారంభించారు. 'యానిమల్' సినిమాలో కథానాయికగా రష్మిక మందన్న వేసింది, ఆమెని అందరూ 'నేషనల్ క్రష్' అంటారు. అయితే ఈ సినిమా విడుదలయ్యాక, రష్మిక తో పాటు ఈ త్రిప్తి డిమ్రిని కూడా అందరూ 'నేషనల్ క్రష్' అని అంటున్నారు. నేషనల్ క్రష్ చెల్లెలు అని, ఇలా ఏవేవో పేర్లు పెట్టి ఈమె ఎక్కడ ఏమి మాట్లాడినా అది ఇప్పుడు వైరల్ చేస్తున్నారు. త్రిప్తి డిమ్రికి ఈ సినిమా విడుదలయ్యాక వేలల్లో ఫాలోవర్స్ పెరిగారని తెలుస్తోంది. ఆమెకి ఇంతకు ముందు సాంఘిక మాధ్యమంలో తక్కువగా ఫాలోవర్స్ ఉంటే, ఈ సినిమా విడుదలయ్యాక ఒక్కసారిగా పెరిగిపోయారని తెలుస్తోంది. ఇన్స్టాగ్రామ్ లో ఈమెకి ఇప్పుడు 30 లక్షల 70 వేలుకి పైగా ఫాలోవర్లు వున్నారు.

## 19న హనుమాన్ ట్రైలర్ విడుదల





టాలీవుడ్ స్టార్ దర్శకుడు ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం హనుమాన్. భారతీయ ఇతిహాసాల్లోని హనుమంతుని కథ స్ఫూర్తితో ఈ సినిమాను రూపొందిస్తున్నట్టు తెలుస్తుండగా, ఇందులో జాంబి రెడ్డి కథానాయకుడు తేజ సజ్జా హీరోగా నటిస్తున్నాడు. ఇక సూపర్ హీరో సిరీస్‌గా తెరకెక్కుతోన్న ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదల చేసిన టీజర్ హాలీవుడ్ స్థాయి విజువల్స్‌తో అందరినీ ఇంప్రెస్ చేస్తోంది. యూనివర్సల్ ప్రేక్షకులను సైతం ఆకట్టుకునే హై టెక్నికల్ వాల్యూస్‌తో కట్ చేసిన విజువల్స్ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. ఇదిలా ఉంటే.. ఈ సినిమా ట్రైలర్ ఎప్పుడు వస్తుందా ఎప్పుడెప్పుడు చూద్దామా అంటూ ప్రేక్షకులు తెగ వెయిటింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే సినిమా ట్రైలర్‌కు సంబంధించి మేకర్స్ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. హనుమాన్ ట్రైలర్ ను డిసెంబర్ 19న లాంఛ్ చేయనున్నట్లు చిత్రబృందం తెలిపింది. అయితే ఈ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లోని ఏషియన్ మహేష్ బాబు మాల్‌లో(ఎఃః) నిర్వహించనున్నట్లు చిత్రయూనిట్ తాజాగా ప్రకటించింది. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# అడవిశేష ఫస్ట్ లుక్ విడుదల



రీసెంట్‌గా శేష్ ఈఎక్స్ శృతి అంటూ అడివి శేష్ కలిసి నటిస్తున్నట్లుగా ఓ అప్‌డేట్ వైరల్ అయిన విషయం తెలిసిందే. వారిద్దరూ కలిసి నటిస్తోన్న ఈ మెగా పాన్-ఇండియా యాక్షన్ డ్రామా నుంచి మేకర్స్ గురువారం సెన్సేషనల్ ఫస్ట్‌లుక్‌ని విడుదల చేశారు. ఈ సినిమా టైటిల్ అడివి శేష్ గ్రిప్పింగ్ క్యారెక్టర్ రివీల్ పోస్టర్‌తో డిసెంబర్ 18న విడుదల కానుంది. తాజాగా మేకర్స్ విడుదల చేసిన అడివి శేష్ ఇంటెన్స్ లుక్.. సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఫస్ట్ ఇమేజ్‌లో తీక్షణమైన చూపులతో, ముఖాన్ని బ్లాక్ స్కార్ఫ్‌తో కప్పుకొని కనిపించారు అడివి శేష్. అతని కుడి చెవిలో బంగారు చెవిపోగులు, అతని నుదిటిని కప్పి ఉన్న లాంగ్ లాక్స్ లుక్‌కు స్టైల్, స్వాగ్‌ని జోడించాయి. ఆసక్తికరంగా, ఈ చిత్రంలో హీరోయిన్ శృతి హాసన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో అడివి శేష్ ఫస్ట్ లుక్ చిత్రాన్ని పోస్ట్ చేసి తనని పరిచయం చేస్తున్నాము - అతని రాక ఆమె జీవితంలో తుఫానును తెస్తుందా? టైటిల్, ఫస్ట్ లుక్ డిసెంబర్ 18న అని రాశారు. 'సినిమాలోని ప్రతి ఫ్రేమ్, డైలాగ్, సన్నివేశాన్ని హిందీతో పాటు తెలుగులో విడివిడిగా చిత్రీకరిస్తున్నాం. ప్రతి భాష సాంస్కృతిక ప్రత్యేకత బట్టి దీనిని విభిన్నంగా ట్రీట్ చేస్తున్నాం' అని మేకర్స్ ఇప్పటికే తెలియజేశారు. హిందీ, తెలుగు భాషల్లో తెరకెక్కనున్న ఈ మెగా ప్రాజెక్ట్‌ను అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుండగా, అమెరికాలో పుట్టి పెరిగిన షానీల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. అడివి శేష్ 2022లో చేసిన మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ బయోపిక్ 'మేజర్'.. బ్లాక్ బస్టర్ విజయంతో దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. ఇప్పుడు చేస్తున్న మెగా ప్రాజెక్ట్ అడివి శేష్‌కు రెండో స్ట్రయిట్ హిందీ మూవీ కానుంది. అడివి శేష్ 'క్షణం', 'గూఢచారి'తో సహా పలు తెలుగు బ్లాక్‌బస్టర్‌లకు గతంలో డీవోపీగా పనిచేసిన షానీల్‌కు దర్శకుడిగా ఇది తొలి చిత్రం. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు అధికారికంగా ఎంపికైన 'లైలా' అనే ప్రశంసలు పొందిన షార్ట్ ఫిల్మ్‌కు ఆయన దర్శకత్వం వహించారు. సునీల్ నారంగ్ సహ-నిర్మాతగా వ్యవహరిస్తోన్న ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే మేకర్స్ వెల్లడికానున్నాయి.


# పూజాను చంపేస్తామన్న వార్తలు పుకార్లే..






పూజా హెగ్డేను చంపేస్తామంటూ వచ్చిన ఫోన్ కాల్ నిజం కాదని ఆమె టీమ్ క్లారిటీ ఇచ్చింది. తాజాగా పూజాకు బెదిరింపు కాల్స్ వచ్చాయంటూ బాలీవుడ్ మీడియా కోడై కూసింది. దీనికి కారణం దుబాయ్‌లోని ఓ కార్యక్రమానికి వెళ్లారని.. అక్కడ గొడవ జరగడంతో కొందరు వ్యక్తులు ఆమెను చంపేస్తామంటూ బెదిరించారని బాలీవుడ్ మీడియాలో ఓ వార్త వచ్చింది. దీంతో ఆమె ఫ్యాన్స్ కంగారుపడి సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెట్టారు. తాజాగా దీనిపై పూజా టీమ్ క్లారిటీ ఇచ్చింది. అలాంటిదేమీ లేదని స్పష్టం చేసింది. 'అసలు నిజానిజాలు తెలుసుకోకుండా ఇలాంటి తప్పుడు వార్తలను ఎందుకు ప్రచారం చేస్తారో అర్థం కాదు. ఇందులో ఎలాంటి నిజం లేదు. దయచేసి ఇలాంటి అవాస్తవాల ను నమ్మకండి' అని ఓ ప్రకటనలో పూజా హెగ్డే పీఆర్ టీమ్ తెలిపింది. దాంతో ఆమె. దీంతో పూజా అభిమానులు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. పూజాహెగ్డే తాజాగా 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్' సినిమాలో కనిపించారు. త్రివిక్రమ్-మహేశ్‌ల కాంబోలో వస్తోన్న 'గుంటూరు కారం'లో మొదట ఆమెనే హీరోయినగా ఎంపిక చేశారు. పలు కారణాల వల్ల ఆమె ఆ చిత్రం నుంచి వైదొలిగారు. ప్రస్తుతం షాహిద్ కపూర్ హీరోగా మలయాళ దర్శకుడు రోషన్ ఆండ్రూస్ తెరకెక్కిస్తున్న ఓ బాలీవుడ్ చిత్రంలో పూజా నటిస్తున్నారు.

# సలార్‌కు ముందే బఘీరా టీజర్ విడుదల




'కేజీఎఫ్', కాంతారా చిత్రాలతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ ప్రస్తుతం సలార్ సినిమాను నిర్మిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాతో పాటు మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేసింది. కన్నడ స్టార్ హీరో శ్రీమురళి హీరోగా హోంబలే ఫిల్మ్స్ నిర్మిస్తున్న తాజా చిత్రం 'బఘీరా'. ఈ సినిమాకు 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్ నీల్ కథ అందిస్తుండగా.. డాక్టర్ సూరి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ టీజర్ అనౌన్స్‌మెంట్ ఇచ్చారు. ఈ సినిమా టీజర్‌ను శ్రీమురళి పుట్టినరోజు కానుకగా డిసెంబర్ 17న ఉదయం 9.45 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. ఇక ఈ సినిమా శ్రీమురళికి గొప్ప పేరు తెచ్చిపెడుతుందని చిత్రబృందం నమ్మకంగా ఉంది.

## నా సామిరంగాలో అల్లరి నరేశ్




చాలా రోజుల తర్వాత టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జున నటిస్తున్న పూర్తిస్థాయి మాస్ చిత్రం 'నా సామిరంగ'. ఆషికా రంగనాథ్ కథానాయికగా నటిస్తుండగా.. విజయ్ బన్నీ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. శ్రీనివాస్ చిట్టూరి నిర్మాత. సంక్రాంతి కానుకగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు ఫస్ట్ సింగిల్‌ను చిత్రబృందం విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదిలావుంటే.. తాజాగా ఈ మూవీ నుంచి మరో స్టార్ కాస్ట్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ సినిమాలో అల్లరి నరేష్ అంజి అనే ఓ కీలక పాత్రలో నటిస్తున్నాడని తెలిపింది. ఈ విషయాన్ని తెలుపుతూ.. మా అంజి గాడ్ని పరిచయం చేస్తున్నాం లేదంటే మాటోచ్చేత్తది అంటూ రాసుకోచ్చింది. ఇక అంజి గాడికి సంబంధించిన స్పెషల్ ఇంట్రో ప్రోమోను రేపు ఉదయం 10.18 గంటలకు విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. మరోవైపు ఈ సినిమా నుంచి ఎత్తుకెళ్లిపోవాలనిపిస్తుందే సాంగ్‌ను చిత్రబృందం విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇక ఈ పాట చూస్తే.. హీరో హీరోయిన్ల మధ్య సాగే కలర్ ఫుల్ ట్రాక్ సినిమాకు హైలెట్ కానుందని విజువల్స్ చెబుతున్నాయి. ఈ మూవీకి ఆస్కార్స్ విన్నింగ్ మ్యూజిక్ కంపోజర్ ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నాడు.

# ఈ 5గురి ప్లేయర్సే ఫ్రాంచైజీల టార్గెట్



ఐపీఎల్ 2024 మినీ వేలానికి వేళాయే. డిసెంబర్ 19న దుబాయ్ వేదికగా ఈ వేలం జరగనుంది. ఈసారి 1,166 మంది ప్లేయర్స్ రిజిస్టర్ చేసుకోగా.. వీరిలో 830 మంది భారత క్రికెటర్లు ఉన్నారు. ఇక ఈ లిస్టులో 212 మంది క్యాప్డ్ ఆటగాళ్లు, 909 మంది అన్‌క్యాప్డ్ ప్లేయర్స్ ఉన్నారు. ఐపీఎల్ 2024 మినీ వేలానికి వేళాయే. డిసెంబర్ 19న దుబాయ్ వేదికగా ఈ వేలం జరగనుంది. ఈసారి 1,166 మంది ప్లేయర్స్ రిజిస్టర్ చేసుకోగా.. వీరిలో 830 మంది భారత క్రికెటర్లు ఉన్నారు. ఇక ఈ లిస్టులో 212 మంది క్యాప్డ్ ఆటగాళ్లు, 909 మంది అన్‌క్యాప్డ్ ప్లేయర్స్ ఉన్నారు. ఆ 5గురు ఆటగాళ్లు వరల్డ్‌కప్ హీరోస్ కాగా.. అన్ని ఫ్రాంచైజీలు కూడా వారినే టార్గెట్‌గా పెట్టుకున్నాయి. ఎంత ఖర్చైనా పర్లేదు.. తగ్గేదేలే అంటూ వ్యూహాలు రచిస్తున్నాయి. ఈ ఐదుగురు ప్లేయర్స్ లిస్టులో వన్డే వరల్డ్‌కప్ 2023 ఫైనల్ హీరో ట్రావిస్ హెడ్ ముందున్నాడు. ఫైనల్‌లో భారీ సెంచరీతో ట్రోఫీని టీమిండియా నుంచి లాక్కున్న హెడ్.. ఫార్మాట్ ఏదైనా కూడా పరుగుల వరద పారిస్తాడు. ఇక అతడి దూకుడైన ఆటతీరే.. ఫ్రాంచైజీలను ఆకట్టుకుంది. ఇతడి కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ మధ్య పెద్ద వార్ జరగొచ్చు. లిస్టులో ఉన్న మరో ప్లేయర్.. రచిన్ రవీంద్ర. అటు బ్యాటింగ్.. ఇటు బౌలింగ్‌తో వరల్డ్‌కప్‌లో అద్భుతంగా రాణించాడు. మెగాటోర్నీలో 578 పరుగులు సాధించి.. ఐపీఎల్ ఫ్రాంచైజీల దృష్టిలో పడ్డాడు. ఆల్ రౌండర్ కోసం వెతుకుతున్న ఫ్రాంచైజీలు ఇతడిపై కాసుల వర్షం కురిపించడం ఖాయం. 18 మంది ఆటగాళ్లు తప్పనిసరి: ఐపీఎల్‌లో ఒక జట్టులో 18 మంది ఆటగాళ్లు ఉండటం తప్పనిసరి. అంటే, వేలం తర్వాత ఏ ఐపీఎల్ జట్టు 18 మంది కంటే తక్కువ ఆటగాళ్లను కలిగి ఉండకూడదు. అయితే, ఇక్కడ గరిష్ఠంగా 25 మంది ఆటగాళ్లు ఉండడం తప్పనిసరి కాదు. అంటే 18 నుంచి 25 మధ్య మీకు కావలసినంత మంది ఆటగాళ్లు ఉండవచ్చు. వీళ్లిద్దరే కాదు.. దాదాపు 8 ఏళ్ల తర్వాత ఎంట్రీ ఇస్తోన్న ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్.. న్యూజిలాండ్ మిడిలార్డర్ బ్యాటర్ డారెల్ మిచెల్, దక్షిణాఫ్రికా పేసర్ గెరాల్డ్ కోయెట్జీ కోసం కూడా ఐపీఎల్ ఫ్రాంచైజీలు పోటీ పడుతున్నాయ్. ఆర్సీబీ, కేకేఆర్, పంజాబ్, ముంబై జట్లు వీరి కోసం కాసుల వర్షం కురిపించే ఛాన్స్ ఉంది.

## మూతికి ప్లాస్టర్ వేసుకుని బ్యాటింగ్



సాధారణంగా టీమ్ కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకునేందుకు కొందరు ప్లేయర్స్ గాయాలను సైతం పట్టించుకోకుండా క్రీజులోకి వస్తుంటారు.. కాలికి లేదా చేతికి లేదంటే తలకు గాయమైన సరే బ్యాటింగ్ కు వచ్చే ప్లేయర్స్ ను చూశాం.. కానీ, మూతికి తీవ్ర గాయమైనప్పటికి ప్లాస్టర్ వేసుకుని వచ్చిన ఓ ప్లేయర్ తన బ్యాటింగ్ తో టీమ్ ను గెలిపించేందుకు అద్భుతమైన పోరాటం చేశాడు. టీమ్ కోసం అతడు చేసిన పోరాటానికి నెట్టింట ప్రసంశలు కురిపిస్తున్నారు.అయితే, విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా సెమీ ఫైనల్ మ్యాచ్ లోబుధవారం) హర్యానా, తమిళనాడు టీమ్స్ పోటీ పడ్డాయి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన హర్యానా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 293 రన్స్ చేసింది. హర్షిత్ రాణా సెంచరీ చేయగా యువరాజ్ సింగ్ హాఫ్ సెంచరీతో రాణించాడు. ఆ తర్వాత భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు తమిళనాడు టీమ్ బరిలోకి దిగింది. ఇక, 14వ ఓవర్‌లో 53 రన్స్ దగ్గర మూడో వికెట్ పడిపోయింది. ఈ సమయంలో భీకర ఫామ్‌లో ఉన్న బాబా ఇంద్రజిత్ మూతికి ప్లాస్టర్ వేసుకుని బ్యాటింగ్ కు వచ్చాడు. అయితే, అతడు గత రెండు ఇన్నింగ్స్‌లో మధ్యప్రదేశ్‌పై 92, ముంబైపై శతకంతో రెచ్చిపోయాడు. 29 ఏళ్ల ఇంద్రజిత్ 10 బాల్స్ ఎదుర్కొన్న తర్వాత ఇబ్బంది పడ్డాడు. వెంటనే ఫిజియో గ్రౌండ్ లోకి వచ్చి చికిత్స ఇచ్చిన తర్వాత కాస్త కోలుకున్న ఇంద్రజిత్ టీమ్ కోసం నొప్పిని భరిస్తూ చాలా సేపు బ్యాటింగ్ చేశాడు. ఇంద్రజిత్ 71 బంతుల్లో 64 రన్స్ చేయగా అందులో 5 ఫోర్లు ఉన్నాయి. కాగా.. ఇంద్రజిత్ పోరాడినప్పటికీ మిగిలిన ఆటగాళ్లు విఫలం కావడంతో తమిళనాడు లక్ష్య ఛేదనలో 230 రన్స్ కు ఆలౌటైంది. దీంతో 64 పరుగుల తేడాతో హర్యానా విజయం సాధించింది. తమిళనాడు జట్టులో బాబా ఇంద్రజితే టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఇక, ఇన్నింగ్స్ విరామ సమయంలో అతడు గాయపడినట్లు సమాచారం. బాత్రూమ్‌లో కాలు జారి కిందపడడంతో అతడి పెదవికి తీవ్ర గాయమైందని టాక్. మ్యాచ్ ముగిసిన తర్వాత ఇంద్రజిత్ ను హస్పటల్ కు తీసుకువెళ్లాగా.. అతనికి కుట్లు పడినట్లు తమిళనాడు జట్టు కెప్టెన్ దినేష్ కార్తిక్ వెల్లడించారు.

## పాకిస్థాన్ క్రికెట్ పరువు తీయకండి!



పెర్త్ వేదికగా ఆస్ట్రేలియా, పాకిస్తాన్ జట్ల ?మధ్య తొలి టెస్టు గురువారం ఆరంభం అయింది. టాస్ గెలిచిన ఆసీస్ బ్యాటింగ్ ఎంచుకోవడంతో పాక్ బౌలింగ్ చేస్తోంది. ఆస్ట్రేలియా 55 ఓవర్లు ముగిసేసరికి రెండు వికెట్ల నష్టానికి 230 రన్స్ చేసింది. డేవిడ్ వార్నర్ (124), స్టీవ్ స్మిత్ (29) పరుగులతో క్రీజులో ఉన్నారు. అయితే ఈ టెస్టులో పాక్ స్టార్ ఆటగాడు మహ్మద్ రిజ్వాన్‌కు చోటు దక్కపోవడం అందరని ఆశ్యర్యపరిచింది. ఫామ్‌లో ఉన్న రిజ్వాన్‌ను పక్కనపెట్టడంతో పాక్ ఫాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆస్ట్రేలియా, పాకిస్తాన్ తొలి టెస్టు మ్యాచ్ ఆరంభానికి ముందే ఒక్కరోజు ముందే పీసీబీ తుది జట్టును ప్రకటించింది. మహ్మద్ రిజ్వాన్‌కు బదులుగా వెటరన్ వికెట్ కీపర్ సర్ఫరాజ్ అహ్మద్‌కు పాక్ మేనేజ్‌మెంట్ ఛాన్స్ ఇచ్చింది. దాంతో పాక్ మేనేజ్‌మెంట్ తీసుకున్న నిర్ణయంపై విమర్శల వర్షం కురిస్తోంది. పాకిస్తాన్ క్రికెట్‌ను ఫాన్స్, నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. అద్భుత ఫామ్‌లో ఉన్న రిజ్వాన్‌ను పక్కన పెట్టడం సరికాదని మాజీలు సైతం అంటున్నారు. ఈ ఏడాది కివీస్‌తో టెస్టు సిరీస్‌లో అద్భుతంగా ఆడిన మహ్మద్ రిజ్వాన్‌ను పక్కన పెట్టడంపై పాక్ క్రికెట్ అభిమానులు సోషల్ మీడియాలో విమర్శలు గుప్పించారు. 'ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం ఆపేయండి. పాకిస్తాన్ క్రికెట్‌ను అపహాస్యం చేయకండి' అని ఒకరు కామెంట్ చేయగా.. 'ఇదో చెత్త ఎంపిక. మహ్మద్ రిజ్వాన్‌ను కాదని సర్ఫరాజ్ మహ్మద్‌ను ఎలా ఎంపిక చేస్తారు?. పాకిస్థాన్ క్రికెట్ పరువు తీయకండి' అని ఇంకొకరు ట్వీట్ చేశారు. బాగా రాణించినా.. రిజ్వాన్‌కు అవకాశం ఇవ్వకపోవడం దారుణం, అదో చెత్త ఎంపిక అంటూ ఫాన్స్ ఫైర్ అవుతున్నారు. తొలి టెస్ట్‌కు పాక్ జట్టు: ఇమామ్ ఉల్ హక్, అబ్దుల్లా షఫీక్, షాన్ మసూద్ (కెప్టెన్), బాబర్ ఆజమ్, సౌద్ షకీల్, సర్ఫరాజ్ అహ్మద్ (కీపర్), సల్మాన్ అలీ అఘా, ఫహీమ్ అష్రాఫ్, షాహీన్ ఆఫ్రిది, అమీర్ జమాల్, ఖుర్రం షెహజాద్.

## రెండో అత్యున్నత క్రీడా పురస్కారం రేసులో మహ్మద్ షమీ



వన్డే ప్రపంచ కప్‌లో వికెట్ల పంట పండించి టీమిండియాను ఫైనల్ చేర్చడంలో కీలక పాత్ర పోషించాడు స్టార్ పేసర్ మహ్మద్ షమీ. కేవలం 7 మ్యాచ్‌లు మాత్రమే ఆడినప్పటికీ 10.70 సగటుతో మొత్తం 24 వికెట్లు తీసి వరల్డ్ కప్ టోర్నీలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. దీంతో షమీపై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి. ప్రపంచకప్‌లో మహ్మద్ షమీ అత్యుత్తమ ప్రదర్శనకు గుర్తింపుగా దేశ ప్రతిష్టాత్మక క్రీడా గౌరవం అర్జున అవార్డుకు అతని పేరు నామినేట్ అయ్యింది. భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) అర్జున అవార్డుకు టీమిండియా పేసర్ మహమ్మద్ షమీ పేరును ప్రతిపాదించినట్లు సమాచారం . మంత్రిత్వ శాఖ వర్గాలను ఉటంకిస్తూ పీటీఐ వెలువరించిన ఒక నివేదిక ప్రకారం.. దేశ రెండవ అత్యున్నత క్రీడా గౌరవానికి నామినీల జాబితాలో మొదట మహ్మద్ షమీ పేరు లేదు. అయితే అర్జున అవార్డు నామినేషన్స్‌లో టీమిండియా సీనియర్ బౌలర్ పేరును పరిగణనలోకి తీసుకోవాలని బీసీసీఐ క్రీడా మంత్రిత్వ శాఖకు ప్రత్యేక విజ్ఞప్తి చేసింది. దీంతో అర్జున అవార్డు రేసులో మహ్మద్ షమీ పేరు చేరనున్నట్టు సమాచారం. కాగా గతంలో 2021లో టీమిండియా క్రికెటర్ శిఖర్ ధావన్ అర్జున అవార్డుకు ఎంపికయ్యాడు. అలాగే విరాట్ కోహ్లి (2013), రోహిత్ శర్మ (2015), రవిచంద్రన్ అశ్విన్ (2014), రవీంద్ర జడేజా (2019) అర్జున అవార్డు గెలుచుకున్న వారిలో ఉన్నారు. ప్రపంచకప్ తర్వాత భారత జట్టుకు దూరంగా ఉన్నాడు మహ్మద్ షమీ. త్వరలోనే దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌తో మళ్లీ టీమ్‌లోకి అడుగుపెట్టనున్నాడు. ఫిట్‌నెస్‌పై సందేహాలున్నా డిసెంబర్ 26 నుంచి ప్రారంభం కానున్న 2 మ్యాచ్‌ల సిరీస్‌లో షమీ ఆడటం దాదాపు ఖాయం. షమీతో పాటు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు సౌతాఫ్రికాతో జరిగే టెస్టు సిరీస్ కోసం జట్టులో చేరనున్నారు.

## కోహ్లీ అద్భుతాలు చేస్తేనే విజయం



గత ఐదేళ్లలో టీమిండియా రెండుసార్లు ఆస్ట్రేలియా గడ్డపై విజయం సాధించింది. 16 ఏళ్ల క్రితం ఇంగ్లండ్‌లో టెస్టు సిరీస్ గెలిచింది. ఆ తర్వాత మూడుసార్లు ఓడిపోయిన తర్వాత 2021–22లో సిరీస్‌ను డ్రా చేసుకుంది. న్యూజిలాండ్‌లో కూడా గత కొన్నేళ్లుగా విజయం కోసం ఎదురు చూస్తున్నా.. అక్కడ జట్టు ఇంతకు ముందు రెండుసార్లు సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఇక ఒక్క దేశమే మిగిలి ఉంది. అదే దక్షిణాఫ్రికా. ఇక్కడ టీమ్ ఇండియా ఇప్పటి వరకు విజయం సాధించలేదు. మరి ఈసారి సక్సెస్ అవుతుందా? అయితే, దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ జాక్వెస్ కల్లిస్ ప్రకారం ఓ ఆటగాడు రెచ్చిపోతే ఇది తప్పకుండా సాధ్యమవుతుందని, టీమిండియా తమ కల నెరవేర్చుకుంటుందని తెలిపాడు. దక్షిణాఫ్రికాలో తొలి టెస్టు సిరీస్ విజయం కోసం టీం ఇండియా ఇంకా ఎదురుచూస్తోంది. 2010–11లో అక్కడ సిరీస్‌ను డ్రా చేసుకోవడంలో భారత జట్టు విజయం సాధించింది. ఈ దేశంలో టీమ్ ఇండియా ఓటమిని ఎదుర్కోవాల్సిన అవసరం లేని సందర్భం ఇదే. అయితే కొన్ని సందర్భాల్లో, టీమ్ ఇండియా విజయానికి పోటీదారుగా నిలిచింది. కానీ, కొన్ని తప్పిదాల కారణంగా, అది కోల్పోయింది. ఇప్పుడు మరోసారి భారత జట్టు విజయ ధీమాతో అక్కడికి వెళుతోంది.డిసెంబర్ 26 నుంచి సెంచూరియన్‌లో ఇరు జట్ల మధ్య 2 మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది. టీమ్ ఇండియా ఈసారి కూడా పటిష్టంగా ఉంది. అయితే ప్రతిసారీలాగే, దక్షిణాఫ్రికాను దాని స్వంత మైదానంలో ఓడించడం చాలా కష్టమైన పని. ఈసారి టీమిండియా విజయం సాధించాలంటే ఒక ఆటగాడి పాత్ర అత్యంత కీలకమని, అది మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ అని దక్షిణాఫ్రికా మాజీ దిగ్గజం జాక్వెస్ కల్లిస్ అభిప్రాయపడ్డాడు. కోహ్లి సారథ్యంలో భారత జట్టు 2018, 2021లో ఇక్కడికి వచ్చి రెండుసార్లు వచ్చింది. 2021–22లో టీమ్ ఇండియా ఆధిక్యంలోకి వెళ్లినా ఓడిపోయింది. కెప్టెన్‌గా, కోహ్లీ ఇందులో విఫలమైయ్యాడు. దక్షిణాఫ్రికా తరపున 13 వేలకు పైగా టెస్టు పరుగులు చేసిన వెటరన్ బ్యాట్స్‌మెన్ కల్లిస్, కోహ్లీ మంచి ఫామ్‌లో ఉన్నాడని, దానిని దక్షిణాఫ్రికాలో కొనసాగించాలనుకుంటున్నాడు. భారత్ తరపున కోహ్లీ కీలక పాత్ర పోషిస్తాడని, టీమ్‌ఇండియా సిరీస్‌ను గెలవాలంటే, ఈ సిరీస్‌లో కోహ్లీ పటిష్ట ప్రదర్శన చేయడం చాలా ముఖ్యమని కల్లీస్ చెప్పుకొచ్చాడుదక్షిణాఫ్రికాలో విరాట్ కోహ్లి ప్రదర్శన బాగానే ఉంది. క్లిష్ట పరిస్థితులు ఉన్నప్పటికీ, స్టార్ బ్యాట్స్‌మన్ 14 ఇన్నింగ్స్‌లలో 2 సెంచరీలు మరియు 3 అర్ధ సెంచరీలతో సహా 719 పరుగులు చేశాడు. ప్రస్తుత భారత జట్టులో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు మరియు అతను మాత్రమే ఇక్కడ సెంచరీ చేయగలిగాడు. ఇలాంటి పరిస్థితుల్లో టీమిండియా బ్యాటింగ్ కచ్చితంగా కోహ్లిపైనే ఆధారపడి ఉంటుంది.

## కోల్‌కతా నైట్‌రైడర్స్ కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యార్!



ఇండియన్ ప్రీమియర్ లీగ్–2024 సీజన్‌కు ఇంకా మూడు నెలలుకు పైగా టైం ఉంది. అయితే, ఇప్పటి నుంచే ఐపీఎల్ గురించి ఫ్యాన్స్‌లో తెగ చర్చ కొనసాగుతుంది. అందులోనూ డిసెంబర్ 19న ఐపీఎల్ ఆక్షన్ ఉండడంతో క్రికెట్ ఫ్యాన్స్ ఇప్పటి నుంచే లెక్కలు వేసుకుంటున్నారు. చెన్నై, ముంబై జట్ల ఫ్యాన్స్ కు కెప్టెన్ ఎవరనేది అందరికి తెలుసు.. కెప్టెన్సీ విషయంలో ఈ రెండు జట్ల గురించి పెద్దగా చర్చ జరగదు.. కానీ, సన్‌రైజర్స్ హైదరాబాద్, కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్ల సారథులు ఎవరు అనే దాన్నిపై క్రికెట్ అభిమానులు తెగ ఆసక్తి చూపిస్తుంటారు. ఎందుకంటే ఈ రెండు జట్లకు కెప్టెన్సీ మార్పు చాలా అవసరం.. ఇదే టైంలో కేకేఆర్ నుంచి ఓ కీలక అప్‌డేట్ వచ్చింది.అయితే, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యరే కొనసాగుతాడని కేకేఆర్ సీఈఓ వెంకీ మైసూర్ వెల్లడించారు. శ్రేయాస్ గాయం కారణంగా గత సీజన్ లో ఐపీఎల్‌లో ఆడలేదు.. దీంతో ఆ సీజన్‌లో నైట్ రైడర్స్ టీమ్ పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో నిలిచింది. ఆడిన 14 మ్యాచ్‌ల్లో కేవలం ఆరు మ్యాచ్‌లే గెలిచింది. ఇక, ప్రస్తుతం శ్రేయాస్ అయ్యర్ గాయం నుంచి కోలుకోని వరల్డ్‌కప్‌లోనూ అదరగొట్టడంతో వచ్చే ఐపీఎల్ సీజన్‌లో అయ్యర్‌కి కెప్టెన్సీ బాధ్యతలను కేకేఆర్ యాజమాన్యం అప్పగించింది. ఇక, వైస్ కెప్టెన్‌గా నితీశ్‌రాణాను ఎంపిక చేసింది.

## ఒఆర్ఆర్‌పై రోడ్డు ప్రమాదం.. ఒకరు మృతి



**శంషాబాద్ :** శంషాబాద్ ఓఆర్ఆర్ ఔటర్ రింగ్ రోడ్డుపై డిసిఎం వాహనం బోల్తా పడి యువకుడు మృతి చెందిన సంఘటన పెద్ద గోల్కొండ వద్ద జరిగింది. సంఘటన స్థలానికి చేరుకున్న రూలర్ పోలీసులు ఎండి మొహమ్మద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, రూలర్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ కుమార్ వివరాలు వెల్లడించారు. ఎండి మొహమ్మద్ తండ్రి లతీఫ్ వృత్తి రీత్యా డ్రైవర్ గా పని చేస్తున్నాడు కందుకూర్ మండల్ గుమ్మడి వెల్లి గ్రామానికి చెందిన ఎండి మహమ్మద్ గురువారం ఉదయం ఎనిమిది గంటలకు తన వాహనం డీసీఎం ఆర్ఎంసి ప్లాంట్ లో నడుపుతున్నాడు. డీసీఎం వాహనం నడుపుతూ తోటి కంపెనీలో పనిచేసే నలుగురి లేబర్ లను తీసుకొని తుక్కుగూడ ఓఆర్ నుండి శంషాబాద్ వస్తుండగా మార్గమధ్య పెద్ద గోల్కొండ వద్దకు రాగానే వెనకాల నుండి మరో వాహనం డీసీఎం 8281 డీసీఎం ఐచర్ వాహనం తాను నడుపుతున్న వాహనాన్ని వెనుకాల నుండి బలంగా గుద్దడంతో డీసీఎం వాహనానికి వెనకాల ఉన్న కాంక్రీట్ పంప్ రెండు బోల్తాపడి వాహనం లో ఉన్న నలుగురు వ్యక్తులలో ఒకరు సూరజ్ కుమార్ 20 సం, శోభానాథ్ కిందపడి తలకు తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు మిగతా ముగ్గురు అరుణ్ కుమార్, విక్రమ్, జగదీష్, వ్యక్తులకు స్వల్ప గాయాలతో బయటపడ్డారు ఇట్టి ప్రమాదానికి కారకుడైన వారిపై తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని బాధితులు తెలిపారని తెలిపారు. ఈ సంఘటనపై ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066